Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Friday, 1-10-43 No. 153

బెంగాలులో ధాన్యపుకరువు
వివిధస్థలాల విషాధగాథలు

కలకత్తా, సెప్టెంబరు 30:—

కలకత్తా ఆసుపత్రులలో క్షుధార్తుల మరణసంఖ్యను గురించి రాష్ట్రీయప్రభుత్వం ప్రచురణశాఖ డైరెక్టరు నేడు ఇట్లు ప్రకటించిరి.

నిన్నను కలకత్తానగరంలో అన్ని ఆసుపత్రులలోను 284 మంది క్షుధార్తులను చేర్చారు. ఈ ఆసుపత్రులలో చికిత్సను పొందుతున్న క్షుధార్తులలో 71 మంది యీ ఆసుపత్రులలో చనిపోయారు. నిన్నన అన్ని ఆసుపత్రులలో నుంచిన్నీ 126మందిని పంపించేశారు.

బెంగాలులో రాష్ట్రీయ ఆహారసంఘం

కలకత్తా, సెప్టెంబరు 30:—

బెంగాలులో ఆహారసంఘమును యేర్పరచవలెను. దీనిలో ప్రజానాయకుల సంఖ్యయే మిక్కిలి హెచ్చుగా వుండవలెను. ఈలాగుచేస్తే నిరాధారులైనవారికి యీ రాష్ట్రంలో ప్రజలు యింకా అనేకరెట్లు అధికంగా సహాయం చేస్తారు. ఇందుకు యిదే ఉత్తమమైన పద్ధతి అని కలకత్తా యిండియను అసోసియేషనువారు ఒకమెమోరాండమును బెంగాలు గవర్నరుకుపంపారు.

బెంగాలులో ఆహారధాన్యాల కరువు-కృష్ణగారు

కలకత్తా, సెప్టెంబరు 30:—

ఈనెల 25 వతేదీనుంచిన్నీ కృష్ణగారులో యే దుకాణంలోను కూడా కొనడానికి బియ్యం దొరకడమేలేదు. కొంతమంది పస్తులుపడి వుంటున్నారు. ఈ జిల్లాలో ప్రభుత్వంవారు చాలా బియ్యమును నిలవచేశారు. దానిని వారు ప్రజలకు విక్రయించవలెను. ఈ జిల్లానుంచి బియ్యమును ప్రభుత్వంవారు యితర స్థలాలకు పంపగూడదు. అని ప్రజలందరున్ను గోలపెడుతున్నారు.

ధర్నా

15 రోజులనుంచి ధర్నాలో యేదుకాణంలోను కొనడానికి ప్రజలకు బియ్యం మొదలైన ఆహార ధాన్యాలేవీ కూడా దొరకడంలేదు. ధనవంతులూ పేదవారూ కూడా తిండిలేక మాడిపోతున్నారు. తిండి దొరకకపోవడంవల్ల వందలకొలది ప్రజలు చనిపోతున్నారు. గనుక వెంటనే బియ్యమును పంపవలెను. అని డర్నా న్యాయవాది సంఘం సహాయ కార్యదర్శి నిన్న బెంగాలు గవర్నరుకు తంతివార్తను పంపాడు.

ఈ నెల 25వ తేదీతో అంతమైన వారంలో డర్నాలో తిండి దొరకక పోవడంవల్లను అత్యధికమైన నీరసంవల్లను 92 మంది చనిపోయారు. ఈ నెల 18 వ తేదీతో అంతమైనవారంలో 75 మంది చనిపోయారు.

కామిల్లా

కామిల్లాలో కూడా దుకాణాలలో కొనడానికి ప్రజలకు బియ్యం దొరకడంలేదు. అన్నంకోసమున్ను గంజికోసమున్ను అలమటిస్తూ నిరాధారులైన ప్రజలు రాత్రి పగలూ కూడా వందలకొలదిగా వీధులవెంట తిరుగుతున్నారు.

ఇప్పటివరకు కామిల్లాలో తిండిలేకపోవడంవల్ల 150 మంది చనిపోయారని తెలిసింది. నిరాధారులకు ఉచితంగా తిండి పెట్టడానికి కామిక్కడ వక ధర్మసత్రమును యేర్పరుస్తామని ముస్లిం కామర్సు చెంబరువారు తెలియజేశారు. దీనిలో అన్ని మతాలవారికిన్నీ తిండి పెడతారనిన్ని ముస్లిం ఛేంబరువారున్ను కామిల్లాలోని రామకృష్ణ మిషనువారున్ను కామిల్లాజిల్లా సహాయకసంఘంవారున్ను కలసి దీని జరిపిస్తారనిన్నీ తెలిసింది.

గంజాం జిల్లాలో దుస్థితి

కటక్, సెప్టెంబరు 30:—

అ. భా. హరిజన సంఘ కార్యదర్శి శ్రీ ఎ. వి. ఠక్కరు బాపా గంజాంజిల్లాలో ఆహార ద్రవ్యాలకు ఇబ్బందిగా ఉన్న ప్రదేశాలను చూచి వచ్చారు. పాలూరు అనే

(3 పేజి చూడుడు)



కీ॥ శే॥ రామానందచటర్జీ

విఖ్యాత పత్రికాసంపాదకుని మృతి

కలకత్తా, సెప్టెంబరు 30: —

కలకత్తానగరంలో వెలువడుతున్న మోడరనురివ్యూ ప్రభాషి అనే పేర్లుగల రెండు పత్రికలకున్ను ప్రధానసంపాదకులైన రామానంద ఛటర్జీగారు యీవాళ సాయంకాలం దివంగతులైనారు. భారతదేశంలోని జర్నలిస్టులందరిలోను మిక్కిలి హెచ్చు సంవత్సరములనుండి పత్రికలను ప్రకటించడంలోను, పత్రికలను మిక్కిలి ప్రశంసనీయంగా నిర్వహించడంలోను కూడా ఛటర్జీగారే అగ్రగణ్యులు. కలకత్తా నగరంలో సాంఘికంగాను, రాజకీయంగాను, విద్యావిషయకంగాను ప్రజలకు సేవచేస్తున్న అనేక సంస్థలకు కూడా వీరు ప్రధాన నాయకులుగానే వున్నారు.

సంగ్రహ జీవితచరిత్ర

వీరు 1865 లో బెంగాలులో బాకురా జిల్లాలో విఖ్యాతమైన వక ఉన్నత కుటుంబంలో జనించారు. వీరు మొదట వక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేశారు. తరువాత ఆలహాబాదులో కాయస్థ పాఠశాలలో ప్రొఫెసరుగా పనిచేశారు. అలహాబాదు విశ్వవిద్యాలయం కేళ్లుగాకూడా వీరు పనిచేశారు. వీరు అలహాబాదులో వుండగనే 1901 లో ప్రభాషి అనేపత్రికను బంగభాషలో ప్రకటించడం ప్రారంభించారు 1907 లో వీరు మోడరను రివ్యూ అనేపత్రికను ఆంగ్లభాషలో ప్రకటించడం ప్రారంభించారు. వీరు కలకత్తాకు వచ్చినతరువాత విశాలభారత్ అనేపేరుగల పత్రికను హిందీ భాషలో ప్రకటించడం ప్రారంభించారు. వీరు అనేక సంవత్సరాలపాటు భారతజాతీయ కాంగ్రెసు వార్షికమహాసభలలో పాల్గొంటూ వచ్చారు. వీరు కొంతకాలము భారత హిందూమహాసభకు ఉపాధ్యక్షుడుగావున్నారు. కరాచీలో జరిగిన భారత హిందూమహాసభ వార్షిక సమావేశానికి వీరే అధ్యక్షత వహించారు. పంజాబు జటుపటు తొరకమండలి భారత సంస్థానాలు ప్రజలసంఘం, ఆంగ్లోయిండియను టెంపరెన్సు సంఘం భారతసాంఘిక పరిష్కార ప్రతికూల సంఘం మొదలైన అనేక సంస్థలలో వీరు సభ్యులుగా వున్నారు. పరాధీన భారతము అనే శీర్షికతో రివరెండు జె. టి. సండర్లండుగారు వ్రాసినగ్రంథమును ప్రకటించినందుకు వీరిమీద తేబడిన కేసులో మేజస్ట్రేటు వీరికి 1000 రూపాయలు జుర్మానా వేశాడు. వీరికి 79 యేళ్లు పూర్తిఅయినందున 1943 మేనెలలో కలకత్తాలో వర్ధంతి ఉత్సవసభ జరిగింది. వీరు భారత పత్రికా సంపాదకుల సంఘానికి కొంతకాలం అధ్యక్షులుగా వున్నందున యీవర్ధంతి పుట్టినరోజునాడు ఆసంఘంవారు వీరికి అభినందనపత్రమును సమర్పించారు.

ఇటలీ మూడోవంతు మిత్రులవశం
జర్మనులు నేపిల్సుపట్నం ఖాళీచేశారు

వాషింగ్టన్, సెప్టెంబరు 30.—

అమెరికా సం॥ రా॥ యుద్ధకార్యదర్శి యగు స్టిమ్సనుగారు పత్రికాప్రతినిధితో ఇట్లు చెప్పిరి:—

నేపిల్సునగరం మిత్రసేనలచే తప్పకపట్టుకోబడును. ఇటలీలో మిత్రసేనలు క్రమక్రమంగా ముందుకుపోవుచునే యున్నవి. ఇప్పుడు ఇటలీలో మూడోవంతు మిత్రసంపదవశమై యున్నది.

పాంపే మిత్రసేనల వశమైనది

పాంపేనగరం మిత్రసేనలచే ఆక్రమింపబడెను. మిత్రసేనలు మాస్ట్రెడోని యాకు చేరెను.

నేపిల్సుసమీపంలో మిత్రసేనలు

నేపిల్సుపరిహద్దులోని పరిసరప్రాంతాలలోకి అమెరికను పంచమసైన్యం చేరింది. నేపిల్సునగరం కొంతమైళ్లదూరంలో మాత్రమే ఉన్నది. పాంపేనగరమును నిన్న ఆక్రమించి అచటినుండి నేపిల్సువైపుకు అమెరికను సేన పోవుచున్నది. జర్మనులు అంతకంతకు వెనుకకు పారిపోవుచున్నవి. వెనుకకు పారిపోవుచు త్రోవవెంట మందుగనులను అత్యధికంగా నాటుచున్నారు. జర్మను లెంతగా నిరోధించుచున్నను అమెరికను పంచమసైన్యం 5 మైళ్లు అతికష్టంమీద ముందుకుపోయెను. బ్రిటిషు అష్టమసైన్యం నిదానంగా నిశ్చయంగా ముందంజవేయుచునే యున్నది. త్వరలోనే మిత్రసేనలకు నేపిల్సునగరం పట్టుబడుట నిశ్చయం.

మాస్ట్రెడోనియా పట్టుబడెను

బ్రిటిషు అష్టమసైన్యం ఇటలీ తూర్పుకోస్తావెంట ముందుకుపోవుచున్నది. మాస్ట్రెడోనియాను పట్టుకొనెను. దీనినిబట్టిచూడగా జాపోనెటానుండి అష్టమసైన్యం 15 మైళ్లు ముందుకుపోయెనని చెప్పవచ్చును.

ఫోగియావద్దనున్న విమానాశ్రయములు మిత్రసేనల వశమయ్యెను. గనక, ఆ విమానాశ్రయములను మిత్రసేన ఉపయోగించుకొనుటకు వీలుగా తయారుచేసికొనుచున్నవి.

పాంపేనుండి ఉత్తరంగా నేపిల్సువైపుకు పోవుచున్న అమెరికను పంచమసైన్యం టారీ అనంజియాటా సరిహద్దులవరకుచేరెను.

నేపిల్సును జర్మనులు ఖాళీచేసిరి

స్టాకహోం, సెప్టెంబరు 30:—

స్వీడెనులోని అప్టను బ్లాడెట్ అను పత్రికకు బర్లిను నగర విలేఖరి యిట్లు వ్రాసెను:—

జర్మను సేనలు నేపిల్సునగరమును ఖాళీచేసి వెడలిపోయెను. నేపిల్సు నగరంలో కమ్యూనిస్టులు తిరుగుబాటు ప్రబలుటవల్ల జర్మను సేనలు వెడలిపోయెను.

బర్లినునగరంలోని ఒక జర్మను సైనికాధికారి యిట్లు చెప్పెను:—

నేపిల్సునగరంవద్ద మిత్రమండలివారి కొత్తసేనలు అధికంగా దిగగలవు. కనుక, నేపిల్సు నగరమును ఆట్టి సందర్భములో కాపాడుకొనుటకు జర్మనులుప్రయత్నించుట ప్రమాదకరం అని జర్మను సైనికాధికారులు తలంచుచున్నారు.

నేపిల్సునగర వశనం సమీపించింది

ఆల్జీర్సు, సెప్టెంబరు 30:—

నేపిల్సు నగరంలోని జర్మనుసేనలు నేటి రాత్రి ఆఖరు గడియలు గడపుచున్నవి. నేపిల్సునగరం వీక్షణంలో సైనను మిత్రసేనలకు వశమగుటకు సిద్ధంగా ఉంది. జర్మనులు ఖాళీచేసి వెళ్లిపోవుచున్నారు. మిత్రసేనలు నేపిల్సుకు కొలదిమైళ్ల దూరంలోనే ఉన్నాయి. నేపిల్సు సరిహద్దు ప్రాంతాలలోనే పోరాటం జరుగుతూ ఉండగలదు.

నేపిల్సుకు ఉత్తరంగా 20 మైళ్లలో వాల్టర్నో నదిఉన్నది. ఆ నదీప్రాంతంమీద సహాడా మిత్రసేనలు దాడిసాగించుచున్నవి. బ్రిటిషు అష్టమసైన్యం ఫోగియా ప్రాంతంనుండి సాగి ముందుకుపోవుచున్నది. అవెల్లినో రస్తామీదుగా బెనెవెంటోకు అమెరికను పంచమసైన్యం ముందంజ వేయుచున్నది.

నేపిల్సు తర్వాత రోమునగరంవైదండయాత్ర

నేపిల్సునగరాన్ని ఆక్రమించిన పిమ్మట రోమునగరంమీదకు మిత్రసేనలు దండయాత్ర సాగించును.

అమెరికను పంచమసైన్యం బెనెవెంటో వరకు చేరెను. బెనెవెంటో వద్ద పోరాటం ప్రారంభిమైంది.

సాన్సువెరినో కూడా పట్టుకోబడెను

అమెరికను పంచమ సైన్యం పాంపేనుండి ముందుకు పోయి సాన్సువెరినో అను పట్టణమును పట్టుకొనెను. ఇది అవెలినోనుంచి 10 మైళ్లలోఉంది. మిత్రవిమానాలు కాస్సినో, పియూనా, అమొగోసీ, అప్పోలినాకి అను ప్రదేశాలపై దాడివెడలి అచటి వంతెనలమీద బాంబులు వేసెను.

రోము గనరమునకు జర్మనుసేనలు చేరుచున్నవి

తగులబడుచున్న నేపిల్సు నగరమును ఖాళీచేసి వెళ్లిపోవుచున్న జర్మను సేనలు రోమునగరంవద్దకు చేరి, రోమునగరమునకు ముందుభాగంలో ఏర్పరచుకొన్న దుర్గశ్రేణి వద్ద మకాముచేయుచున్నవి.

ఈ నెన్ మోవారు - బడోగ్లియో సమావేశం

ఆల్జీర్సు, సెప్టెంబరు 30:—

మార్షలు బడోగ్లియోతో, మిత్రసేనల సర్వసేనానియగు జనరలు యీసెనహోవరుగారు మాల్టాద్వీపంలో కలిసికొని మాట్లాడెదరు. బ్రిటిషు అమెరికను సేనలకు ఇటలీసేనలు ఎంతవరకు తోడ్పడి జర్మనులను ఎదిరించి పోరాడగలవ నేవిషయమైఇప్పుడు చర్చింపబడును.

ఇటలీలో విడుదలచేయబడిన యుద్ధఖైదీలు

చియాసో, సెప్టెంబరు 30:—

మిత్రమండలితో యుద్ధరాజ్యపత్రమును ఇటలీకిరవుగ బడోగ్లియో వ్రాసియిచ్చిన తోడనే ఇటలీ వశమందున్న వేలకొలది బ్రిటిషుసైనికులను యుద్ధఖైదీలు విడుదల చేయబడిరి. ఈ బ్రిటిషుసైనికులు బ్రిటిషు అష్టమసైన్యంతో చేరి అపూలియా నైపుకు దండయాత్ర సాగించుచున్నారు.

వైటురష్యాలో సోవియటు సేనల తీవ్రగమనము

మాస్కో, సెప్టెంబరు 30:—

క్రిచేవు పట్టణము రష్యనుల వశమైనది. ఇది మొగిలేవుకు 58 మైళ్లు ఆగ్నేయంగా ఉంది. రాస్లావలు-బోబ్రూయిస్కు రైలు మార్గంమీద ఇది ఒక రైల్వేజంక్షను ఇచటినుంచి బెర్లాకు ఒక రైలుమార్గం పోవుచున్నది.

సెప్టెంబరు 30 తేదిని రష్యనుసేన మొగిలేవువైపు దండయాత్ర సాగించి ఒక నదిని దాటి 12 మైళ్లు ముందుకుపోయి క్రిచేవు అనే పట్టణమును పట్టుకొనెను. ఆ ప్రాంతంలో 170 జనపదములు రెండు రైలుస్టేషనులు కూడా ఆక్రమించెను.

వైటురష్యాలో రష్యనుసేనల తీవ్రగమనం

టాంకులతోను ఫిరంగులతోను రష్యను సేనలు అతివేగంగా వైటురష్యాలోకి నిరంతర మహాప్రవాహంగా ప్రవేశించి ముందుకు సాగిపోవుచున్నవి. అచటి రైలుమార్గములన్నియు రష్యనుల వశమగుటవల్ల నుంచి భంగా దండెత్తిపోవుచున్నవి. జర్మనులు వైటురష్యాలోని వైటెబస్కు నగరం, ఓర్షానగరం, మొగిలేవునగరం యీ నగరముల వరుసలో తమ క్రొత్తకాపును ఏర్పరచుకొని యెదిరించి పోరాడుటకు ఆయత్తమగుచున్నవి. రష్యనుసేనలు ఈ జర్మను దుర్గశ్రేణిని యీరుపార్శ్వమునుండియు ముట్టడించుటకు కత్తెరవ్యూహమును సాగించుచున్నవి. రష్యను గొరిల్లాలు చాటుమాటుగా జర్మనుసేనల మార్గంలో ముందుగనులను మాటుపెట్టుచున్నారు.

దక్షిణరంగం

దక్షిణమున కెమెంచెంకు వద్దనుండి పారిపోయిన జర్మనులు చెల్లాచెదరుగా పారిపోయిరి. జర్మనులు పారిపోవుచు యీ నగరమునుతగులబెట్టి ధ్వంసంచేసిరి. ఆపట్టణమును రష్యనులు ఇప్పుడు మరమ్మతుచేసికొనుచున్నారు. ఇచటినుండి రష్యనులు సులభంగా కీవునగరంమీదకు దండెత్తగలరు. డార్నిట్సా కూడా రష్యను వశమగుటవల్ల కీవుమీదకు పోవుటకు మరొక మంచిమార్గము రష్యనుల కిప్పుడు చేజిక్కినది.

కీవునగరంమీద భీకరవిమానయుద్ధం

కీవునగరంమీద భీకర విమానయుద్ధములు నేడు జరుగుచున్నవి. జర్మనుసేనలు పోయెడి రస్తాలమీద రష్యనువిమానాలు బాంబులు వేయుటకై అచటికిరాగా రష్యనుబాంబు విమానాలను నిరోధించుటకై జర్మను పోరాటవిమానాలు ఎదిరించి విమానయుద్ధము చేయుచున్నవి. చాలాజర్మను విమానాలు ఇచట పడగొట్టబడెను. నీపరు నదికి పడమటియొడ్డున జర్మను సేనలున్నూ తూర్పుఒడ్డున రష్యను సేనలున్నూ కందకములను త్రవ్వుకొని యుద్ధమునకు సిద్ధమగుచున్నవి. తూర్పుతీరమున జర్మనుసేనల కికనిలువనీడలేదు. పడమటియొడ్డున జర్మనులు ఏర్పాటుచేసికొన్న ఇసుకబస్తాల కట్టలను కూడా జర్మనులు ధ్వంసంచేస్తున్నారు. నీపరు నదినిదాటుటకు రష్యనులకు అవి అక్కరకురాకుండా ధ్వంసం చేయుచున్నారు.

నల్లసముద్రతీరంలో యుద్ధం

నల్లసముద్ర తీరంలో జాపోర్జోవద్దను మెలిటోపోలువద్దను తీవ్రయుద్ధములు జరుగుచున్నవి.

క్రిమియాలోని జర్మనుసేనలు తప్పించుకొని పోవుటకు వీలుగా రష్యనుసేనల నడ్డి

(2..వ పేజి చూడుడు)

స్వయంనిర్ణయాధికారము
స్ట్రాబోల్గీప్రభువు వాదము

లండను, సెప్టెంబరు 30:—

భారతదేశ స్థితిగతులను విచారించుటకు నేడు లండనులో జరిగిన సభలో స్ట్రాబోల్గీ ప్రభువు ఈ క్రింధివిధముగా చెప్పెను:—

భా. స్వాతంత్ర్యమునకు మిత్రదేశాల గారంటీ

లండను సభా తీర్మానము

లండను, సెప్టెంబరు 30:—

భారతదేశ స్వాతంత్ర్యమును ప్రపంచమునందలి ముఖ్యదేశములవారిచే నంగీకరింపజేయుట కేర్పరుపబడిన సంస్థ కార్యవర్గసభ నేడు లండనులో జరిగెను. ఈ సభలో భారతదేశ ప్రతిష్టంభనమును తొలగించుట కొకమార్గము సూచింపబడినది. సంఘమువారి ఉద్దేశ్యమును సాధించుటకు, అనగా భారతదేశ స్వాతంత్ర్యము నంగీకరించుచున్నట్లు మిత్రమండలివారిచే ప్రకటనచేయించుటకు వాపింగుటనకు ఒకరాయబారవర్గమును వెళ్లనివ్వవలెననిబ్రిటిషు ప్రభుత్వమును కోరుదురని సభలో ప్రకటింపబడెను. ఇందు విషయమై పార్లమెంటులో లేబర్ పార్టీ సభ్యుడగు కోల్ గారు యిట్లు చెప్పిరి:— "భారత ప్రతిష్టంభనము తొలగవలసినచో భారతస్వాతంత్ర్యమును ఒక్కబ్రిటను మాత్రమే గాక, మిత్రమండలివారందరును గారంటీచేయవలెను. ఇదివరకు భారతదేశములో బ్రిటిషువారు చేసిన పనులవల్ల ద్వేషభావము కుంభించియున్నది. భారతసమస్య చాలగొప్ప సమస్య యను మాటలను ప్రజలు కట్టిపెట్టవలెను. భారత సమస్యలో నిమిడియున్న సిద్ధాంతము చాలా సులభమైనది. భారతదేశము భారతీయులది. రాయబారవర్గము అమెరికా వెళ్లుటకు బ్రిటిషు ప్రభుత్వము అనుమతింతురో లేదో నేను చెప్పజాలను.

తత్సంఘకార్యదర్శియగు భారతీయుడీవిధముగా చెప్పెను.

మా ప్రయత్నములకు అమెరికా యెక్కువ సహాయము చేయవలెనని మేము తలచుచున్నాము. జపానుపై యుద్ధము సాగించుటకు భారతదేశము కేంద్రము. భారతస్వాతంత్ర్యమును బ్రిటను, అమెరికా, సోవియట్ రష్యా, చైనాలు గారంటీ చేయుచో కాంగ్రెసు నాయకులు సంతృప్తిపడుదురని మా తలంపు.

రాయబార వర్గములో ఈ క్రింధివారు సభ్యులుగానున్నారు. పార్లమెంటులో లేబరుపార్టీ సభ్యుడగు కోల్, బోను ఎమ్. సి. అమీర్, షా, పి. బి. సీలుగారలు.

గాంధిమహాత్ముని జీవిత ఉపన్యాసాల నిషేధం

బొంబాయి, సెప్టెంబరు 30:—

బొంబాయిలో మాతుంగాలో గుజరాతీ సేవామండలివారున్ను బొంబాయిలోని కేరళ సంఘమువారున్ను కలిసి గాంధిమహాత్ముని జీవితమునుగురించి ఎనిమిదిమంది ప్రముఖులచేత ఎనిమిదిరోజులు సభలలో ఉపన్యాసాల నిప్పించుటకున్ను ఈ సభలకు వచ్చేవారివల్ల లభించిన ధనమును బెంగాలు క్షామనిధికి పంపుటకున్ను అక్టోబరునెల 2 వ తేదీని ఊరేగింపు జరిపి యీ నిధికి ధనమును సమకూర్చుటకున్ను నిశ్చయించారు. వీరు అనుమతికోసం పోలీసు కమీషనరుకు వ్రాస్తే సభలలో ఉపన్యాసాల నిప్పించుటకున్ను ఊరేగింపు జరుపుటకున్ను కూడా అనుమతి నియ్యడానికి వీల్లేదని కమీషనరు వ్రాశారని తెలిసింది.

జపాను నిరంకుశత్వమును, సైనికప్రాబల్యమును నాశనమునేయుటకు ఆసియాలో భీకర సంగ్రామము ప్రారంభము కానున్నది. ఈ పోరాటములో సహాయపడుటకు భారతదేశమునందుకల మనుష్యబలమును, నైతికశక్తిని, యావత్తు వస్తుసంపదను ద్విగుణీకృతము చేయవలెనని, యిచ్చట నున్న వారందరు వాంఛించుచున్నారు. భారతప్రజలలో అన్నిపక్షములవారి అభిమానము లేనిది ఈపని సాధ్యముకాదు. ఐనప్పటికి, భారతదేశములో నింకను ప్రతిష్టంభన మేర్పడియే యున్నది. దానిని తొలగించుటకు బ్రిటిషువారు యెట్టిప్రయత్నములను చేసియుండలేదు. వారెలు ప్రభువులో నాకు విశ్వాసము కలదు, కాని ఆయన యెదుర్కొనవలసిన కష్టములు చాలా గొప్పవిగా నున్నవి.

మిత్రమండలివారి మధ్యవర్తిత్వము

ఈ సమస్యా పరిష్కార సందర్భమున మధ్యవర్తులుగా నుండుటకు ప్రెసిడెంటు రూజువెల్టు, మార్షల్ స్టాలిన్, మార్షల్ చాంకైషేక్ గారల సాహాయినింపవలెనని 9 నెలల క్రిందట నేను ప్రభువులసభలో సూచించియుంటిని. ఇప్పుడుగూడ నాయభిప్రాయము, నా మిత్రుల యభిప్రాయము యిదియే. ప్రథమచర్యగా, అట్లాంటిక్ ఛార్టరు ననుసరించి, భారతదేశ భవిష్యత్ స్వయం నిర్ణయాధికారమును మిత్రమండలివారు అంగీకరించి, గార్రంటీచేయవలెనని సూచించుచున్నాను. ప్రస్తుత ప్రతిష్టంభమును తొలగించుటకు యిది చాలావరకు తోడ్పడును.

బెంగాలులోను ఇతరరాష్ట్రములలోను యేర్పడిన దుర్భరక్షామమునకు తుదిబాధ్యత ఇండియామంత్రి ఎమెరీగారిపై నున్నదనియు, ఈ బాధ్యత బెంగాలుప్రభుత్వమువారిదని ఎమెరీగారును, ఇండియాప్రభుత్వమువారును చెప్పుట నిష్ప్రయోజనమనియు, సాధ్యమైనంతత్వరగా భారతదేశమునకు నాలలో ధాన్యముపంపవలెననియు స్ట్రాబోల్గీప్రభువు చెప్పెను.

చైనా యుద్ధం:

చైనాసేనల తిరుగుదాడి

చుంకింగ్, సెప్టెంబరు 30:—

నిన్న నాంచాంగుకు దక్షిణమున 12 మైళ్ల దూరములో పూనదినిదాటి తూర్పుదిశగా తోసికొనిపోవుటకు యత్నించిన జపాను సేనలపై చైనాసేనలు తిరుగుదాడులు జరిపెనని ఈ రాత్రి వెలువడిన చైనాయుద్ధకార్యాలయ ప్రకటన దెలుపుచున్నది:—

క్వాంగు రాష్ట్రంలో జపానువారు సైనికులతోనిండిన అనేకపడవలు క్యాంటను దక్షిణముగా నాన్యాంగువద్ద సెప్టెంబరు 26 తేదీన కోస్తాలోదింప యత్నించెను. కాని వారి ప్రయత్నమును చైనావారు ప్రతిఘటించిరి.

స్పెయినులో రాజకీయ ఖైదీల విడుదల

మాడ్రిడ్, సెప్టెంబరు 30:—

665 రాజకీయ ఖైదీలుగల మరొకజట్టును కొన్ని షరతులతో విడుదల చేయుటకు స్పెయిను ప్రభుత్వం నిశ్చయించి యున్నది. 70 ఏండ్లపైబడు రాజకీయ ఖైదీలందరు అదేషరతులతో విడుదల చేయబడెదరు. ఈ నిర్ణయాలు నేడు ప్రకటింపబడెను.

గుణములేదని రుజువుచేయువారికి రు 1,116 లు యినాం
డాక్టరు శర్మగారి
మకరధ్వజము (బంగారు కలిసినది)
సమస్తవ్యాధులను పోగొట్టి శరీరపుష్టిని, వీర్యవృద్ధిని, మన్మథప్రేకమును గలిగించి సంపూర్ణ పురుషత్వమును ప్రసాదించును.
తులం 1-కి రు 40/- లు, శాంపిల్ ½ తు॥ 1-కి రు. 5—4—0.
సంతానమణి
స్త్రీల సమస్తవ్యాధులను, వంధ్యాదోషములనుపోగొట్టి ఆరోగ్యమునిచ్చి గర్భాంధ్రకు గూడ సంతానమును ప్రసాదించును. 1 తులం 1-కి రు 10/-లు, ½ తులం 1-కి రు. 5-4-0.
కామసంజీవని పిల్సు
సమస్త వీర్యదోషములను పోగొట్టి 2 గంటలలో సంపూర్ణ యౌవనమును, అధికమగు సంభోగశక్తిని, సౌఖ్యమును యిచ్చును.
32 మాత్రలు రు. 3—8—0. 16 మాత్రలు రు 2/- లు.
పోస్టేజీకి ఆరు అణాలు పంపిన శాంపిల్ మాత్రలు ఉచితముగా పంపబడును.
డాక్టరు యస్. వి. యస్. శర్మ, B. A M. & S. (Cal.)
ఇండియన్ సెక్సాలిస్టు&రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టిషనరు, ప్రొద్దుటూరు. (S.India)

పేరాల
ప్రజలకు హెచ్చరిక

పేరాలవాస్తవ్యుడు తడవర్తి సుబ్బారాయుడు యిందుమూలముగా తెలియపర్చడమేమనగా:—నా దత్తుకుమారుడు అయిన తడవర్తి వీరాస్వామి యిప్పటికి షుమారు ఆరు, ఏడు సంవత్సరములనుంచి దుర్వృత్తులు మొదలగు దుర్మార్గపు పనులలో దిగి కుటుంబద్రవ్యమును యావత్తు పాడుచేయుచూ యితరులవద్ద తక్కువమొత్తములు పుచ్చుకొని ఎక్కువ మొత్తములకు నోట్లు వగయిరా వ్రాయుచున్నట్లు తెలియుచున్నది. అతని తావున కోర్టు వ్యవహారముల నిమిత్తమై, నాచేత సంతకములు చేయించుకోబడిన కొన్ని తెల్లకాగితములున్నూ, వకాల్తాలున్నూ, అఫిడవిట్టులున్నూ, వారంటు దరఖాస్తు ఫారములున్నూ ఉండియున్నవి. సదరు కాగితములమీద లోగడ తారీఖులువేసి ప్రామిసోట్లు, చేపుత్తరములు, ఎగ్రిమెంట్లు వగైరాలు ఏమైనా వ్రాసి సృష్టింపుచేస్తాడేమోనని నాకు అనుమానముగా యున్నది. ఎవరైనను నా సమ్మతిలేకుండా అతనికి, తడవర్తి వీరాస్వామికి డబ్బు యిచ్చినను అతని తావునయున్న పైన తెల్పిన నా దస్కతు కాగితములబట్టి, అతనిచేత ఏవిధమైన చర్యలు జరిపినను, జరిపించినను, అందుకు నేను జవాబుదారి కాదనిన్నీ, నన్నుగాని, నా ఆస్థినిగాని బైండుచేయ తగవనిన్నీ, 15-9-43 తేదీన నేనున్నూ, తాతికొండ సుబ్బారాయుడు, యీ కింకట సుబ్బారాయుగార్లున్నూ వ్రాసుకొన్న పంపిణీ పారికత్తు దస్తావేజులో ఉదహరించిన బాకీలుతప్ప, నేను యితరత్రా ఎవ్వరికిన్నీ, ఏవిధమైన యివ్వవలసిన బాకీలు లేవనిన్నీ యిందుమూలముగా ప్రచురణ పరచడమైనది.
ఇట్లు,
(సం) తడవర్తి సుబ్బారాయుడు.

ఎలెక్షన్ నోటీసు

శ్రీ పార్థసారథిస్వామి దేవస్థానము, తిరువల్లిక్కేణి.

తిరువల్లిక్కేణి శ్రీ పార్థసారథిస్వామి దేవస్థానములో పై విచారణ బోర్డు మెంబరు స్థానములలో ఒకటి ఖాళీగా నుండుటను పూర్తిచేయుటకు గాను 1948 వ సం॥ నవంబరు నెల 14 వ తేదీ ఎన్నికలు (ఎలెక్షన్) జరుపబడును. పై ఖాళీస్థానమునకు అపేక్షకులుగా నిలుచువారి యోగ్యతాంశములను ఆ ఖాళీస్థానమునకు అపేక్షకులకు గావలసిన యోగ్యతాంశములను వారు ఎట్లు పొందియున్నారని నిరూపించుచును, సదరు అపేక్షకుల సమ్మతిని అందుకై ఏర్పఱుపబడిన ఫారములో వ్రాతమూలముగ తెలుపుచును, రిజిస్టర్డు ఓటర్లలో నిద్దఱి చేవ్రాలతో నామినేషను కాగితములు పై దేవస్థానము సూపర్వైజర్ బోర్డువారి ఆఫీసులో 1948 వ సం॥ అక్టోబరు నెల 17-వ తారీఖు ఆదివారము ఉదయము 8 ఘంటలు మొదలుకొని 10 ఘంటలలోను సాయంకాలము 4 ఘంటలు మొదలు 6 ఘంటలలోను దాఖలుచేయబడవలయును.

ఆ. ఇళైయాళ్వారునాయుడు,
సెక్రెటరి, సూపర్వైజర్ బోర్డు ఆఫీసు,
తిరువల్లిక్కేణి 1-10-1948.

నోటీసు

అనంతపురం జిల్లా గుత్తితాలూకా గడేకల్లు గ్రామములోవుండు కమ జెట్టి చిన్న వన్నూరప్ప కొమారుడు ముదుకప్ప ఇందు మూలకముగా సర్వులకు తెలియచేయడమేమనగా:—

నా రెండవ కొమారుడు 28 సం॥వయస్సుగల జెట్టి వన్నూరప్ప అనునతడు ఇప్పటికి సుమారు 5 సం॥గా బుద్ధి స్థిరములేక, తిరుగుచుండి అల్లరి - జూదరిహాండ్ల సహవాసము కలిగి ఇటీవల రెండు నెలలుగా వున్మాదము ఎక్కువై మమ్ములను పీడించుచూ అల్లరి చేయుచూ దుర్జనుల దుర్బోధనకు లోబడి జూదము మొదలగు దుర్వ్యాపారములకు లోకులబద్ద అప్పుచేయుచున్నాడని తెలుస్తున్నది. సదరి వన్నూరప్పకు భార్యయూ ఇద్దరు కొమార్లున్నూ వున్నారు. వారు నా పోషణలోనే వున్నారు. సదరి వన్నూరప్పచేయు బాకీలు మా జాయింటు కుటుంబమునకు సంబంధములేదు. ఎవరయినా సదరి వన్నూరప్పకు బాకీలు ఇచ్చినయెడల వారి వారి స్వంత జవాబ్దారీనేగాని మేమువారి మా కుటుంబపు ఆస్తిగాని జవాబ్దారుకాదని ఇందు మూలకముగా తెలియపరచడమయినది.

గడేకల్లు 25-9-48 } జెట్టిచిన్న వన్నూరప్ప గారి ముదుకప్ప.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములో సుయేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్

హెడ్డాఫీసు - మద్రాసు.

1942 సం॥రపు ఫలితాల సంగ్రహం

ప్రీమియం రాబడి
రూ. 3,83,022-12-0
జీవితఫండుకు చేర్చినది
రూ. 2,82,421-8-5
జీవితఫండు రూ. 12,90,434-1-7
ఆస్తులు దాదాపు 14 లక్షలు

విద్యా, వివాహపు యెండోమెంటు పాలసీల ఆకర్షణీయమైన స్కీములకు వ్రాసి తెలిసికొనుడు.

గంటలపంచాంగం

స్వభానుసం॥ ఆశ్వీయుజ శు॥ తృతీయ 1943 సం॥ అక్టోబరు 2 శనివారం
శు॥ తృ సా 6-13 స్వాతి సా 4-30 వర్జ్య రా 10-8 ల 11-44 కు.
శు॥ చవితి అక్టోబరు 3 ఆదివారం
ఆ॥ చ సా 5-36 విశా సా 4-36 వర్జ్యం రా 8-33 ల 10-8 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఆశ్వయుజ శు॥ ద్వితీయ శుక్రవారము

అనవసరం, అనుచితం

మదరాసు ప్రభుత్వము వారు పన్నుల హెచ్చించుచు నిన్న గావించిన ప్రకటనను పరిశీలించుచో నిజముగ నీ పన్నుల పెట్టి అవసరమును గనుపింపదు. గత మూడువత్సరములలో, యుద్ధ కారణముచే వ్యయమును హెచ్చినను గూడ, దానితోబాటు ప్రభుత్వాదాయము గూడ హెచ్చుచునే యున్నది; అందుచే, ప్రభుత్వము వారు, వార్షికాదాయములనుండియే వ్యయముల నన్నిటిని భరించుటయెగాక, లక్షల కొలది మొత్తమును నిలువగూడ చేయగలుగుచున్నారు 1943-44 వత్సరపు ఆదాయవ్యయముల గురించి గత మార్చి మాసమున ప్రకటించిన అంచనాలయందు గూడ, వత్సరాంతమునకు రు 10 లక్షలవరకు నిలువయే తేలు నని అధికారులు వెల్లడించిరి.

ఇటీవల శాంతివారణకార్యము కును రేషనింగు ఏర్పాటులకును, మొదట అనుకొనినదానికంటె చాల హెచ్చు మొత్తముల వెచ్చింపవలసివచ్చెననియు, అందుచే నా నిలువ పెద్దలోటుగ మారవచ్చునని యధికారుల వాదము. నిజముగ నట్టి లోటు ఏర్పడినను దానిని భర్తీచేయుటకు, కొత్తపన్నులనే విధించనక్కరలేదు. సరసమగు ధరలకు ధాన్యము నందజేయుటకు కేంద్రప్రభుత్వము కొన్ని కోట్ల సొమ్మును ప్రత్యేకించియున్నది. చెన్నప్రభుత్వము వారా సొమ్ము కుండి, న్యాయమగు విరాళములను సంపాదించుటకు ప్రయత్నించుచో శాంతి ప్రాంతములకు ఆహారధాన్యములు సప్లయి చేయుట కగు వ్యయభారము చాలవరకు తగ్గును ఇదిగాక, భారత ప్రభుత్వము రాష్ట్రములకు పంచిపెట్టవలసిన ఆదాయపు పన్నువలని రాబడి గూడ, ఈ వత్సరము అనుకొనినదానికంటె చాల హెచ్చినది కాబట్టి, మదరాసు ప్రభుత్వము శాంతివారణాది కార్యములకు విరివిగ వెచ్చించినను గూడ, ఎక్కువ లోటు ఏర్పడునని భయపడవలసిన అగత్యము కనుపింపదు. ఒకవేళ లోటు గల్గినను, ఇంతవరకు నిలవజేసిన రెవిన్యూ రిజర్వు ఫండునుండి, దానిని భర్తీచేయవచ్చును. తాత్కాలిక మగు నిట్టి వ్యయములకు వరకు వచ్చుననియే గదా ఆ నిధి నేర్పరచినది.

ప్రస్తుతము దేశమున వ్యాప్తియందున్న సొమ్మును తగ్గించు విషయమున కేంద్ర ప్రభుత్వమునకు తోడ్పడుటకు గూడ ఈ పన్నులు వేయబడెననియు, దీనివలన వస్తువుల ధరలు తగ్గుననియు ప్రభుత్వమువారు తమ ప్రకటనయందు వెల్లడించిరి. ఈ పన్నులవలన లభించు ఆదాయముతో, ఒక రిజర్వు ఫండు ఏర్పరుపబడునని యు సంగ్రామానంతర పునర్నిర్మాణ కార్యక్రమమున కది వినియోగింపబడునని యు గూడ వారు ప్రకటించిరి. ప్రభుత్వమువారీ పన్నుల హెచ్చించుట, ప్రస్తుతము తమకు ఆదాయము చాలక గాదని దీనివలననే స్పష్టపడుచున్నది; నోట్లు చలామణిని విస్తరింప చేయుటయు తగ్గించుటయు కేంద్ర ప్రభుత్వపు పని. వారందు కవసర మగు కార్యక్రమము ననుసరించుచున్నారు. ఈ విషయమై రాష్ట్రీయ ప్రభుత్వములుగూడ చర్య గైకొనదలచో, అందుకు పూర్వము యుద్ధ పరిస్థితులచే ధనమె వరివద్ద దేరుచున్నదో దెలిసికొని, దానిని రాబట్టుటకు ప్రయత్నింపవలెను. ప్రస్తుతము యుద్ధపరిస్థితులచే విశేషముగ లాభ మందుచున్నది, సైనిక శాఖ ఉద్యోగులు, కంట్రాక్టరులు, విపరీతమగు వేతనముల నందుచున్న పెద్దయుద్యోగులు, అక్రమ వ్యాపార మొనర్చు వర్తకులు, దేశమునందున్న ధన మీవిధముగ ఏ కొలదిమంది చేతులలోనో కేంద్రీకరింపబడి యున్నదను విషయము నెల్లరు నంగీకరించుచునే యుండిరి. గతమాసాంత్యమున రు. 760 కోట్లు చలామణియం దుండెను. వీనిలో రు. 500 కోట్ల వరకు డిపాజిటుల రూపమున మరల బ్యాంకులకే చేరెను. ఈ లెక్కలుగూడ, కొత్తగ వ్యాప్తిలోనికి వచ్చిననోట్లు కొలదిమంది ధనికవర్గముల యందు మాత్రమే తిరుగుచున్నవను విషయమునే ధృవపరచుచున్నవి.

మదరాసు ప్రభుత్వమువారు హెచ్చించిన పన్నులలో "పైవందెములపై పన్ను" ఒక్కటిమాత్రమే సనికవర్గములపై బడును. స్టాంపు ఫీజును హెచ్చించుటవలన, అనలేకుండముగ నున్న వాణిజ్యము మరింత కృశించును. కాని, ఫీసు అన్నిటికంటెనుగూడ, విక్రయముల పన్నును ఒకేసారి నాల్గురెట్లు, హెచ్చించుటకంటె పరీతముండదు. వర్తకులీపన్నును మొదటినుండియు ప్రజలనుండియే వసూలు చేయుచున్నారు. కనుక ప్రభుత్వమువారీ పన్నును హెచ్చించుటవలన, వస్తువుల వెలలు మరింత హెచ్చునే గాని తగ్గవు. అట్టిచో, తమ చర్యవలన ధరలు తగ్గునని ప్రభుత్వమువారు వాదించుట విచిత్రము.

ఈ హెచ్చుపన్నును పూర్తిగ సామాన్య ప్రజలే భరింపవలసి యుండును. విక్రయములపన్ను ధనికులపై కంటె పేదలగు ప్రజలపై నతిభారముగ నుండు ననియు, అందుచే విది చాల ఆక్షేపణీయమైన దనియు ఆధునిక అర్థశాస్త్రజ్ఞు లెల్లరు ఖండించియుండిరి. ప్రస్తుత యుద్ధ పరిస్థితులచే కొలదిమంది ప్రజలు లాభాధికారులైనను, ప్రజా సామాన్యపు ఆర్థిక స్థితి మరింత అధ్వాన్నమైనది. సామాన్య ప్రజల ఆదాయము హెచ్చలేదు గాని వారు కొనవలసిన వస్తువుల ధరలు మాత్రము విపరీతముగ హెచ్చినవి. రూపాయికి అర్ధదమ్మిడీ చొప్పున విక్రయపుపన్ను ఇదివరకే వసూలు చేయబడుచున్నది. మూడు వత్సరముల క్రింద రెండు రూపాయిల వెలగల సరకును కొనిన మనిషి ఒకదమ్మిడీ విక్రయముల పన్నుగ చెల్లించుచుండెను. ఆ సరకు వెల ఇపుడు ఆరురూపాయిలకు పెరుగుటచే - పన్ను రేటు మారకపోయినను- మూడుదమ్మిడీల పన్ను చెల్లింపవలసి వచ్చుచున్నది. ఈవిధముగ, ప్రభుత్వము వారిపుడీ పన్నును నాల్గురెట్లు హెచ్చించుటకంటె అనుచిత ముండదు. ముఖ్యముగ పేదప్రజలపై నీభారము దుర్భరమగుట నిశ్చయము. కనుక అనవసరమును అనుచితమునగు నీ హెచ్చింపును, ప్రభుత్వము వారు వెంటనే రద్దుచేసెదరని నమ్మెదము.

ఇండియా ఆహారసమస్య

కేంద్రప్రభుత్వం అధికారం వహించవలెను

ప్రొ. కోట్‌మన్‌గారి అభిప్రాయం

మాంచెస్టరు, సెప్టెంబరు 30:—

ఇదివరలో ఇండియా ప్రభుత్వమువారి ప్రచారశాఖకు డైరెక్టరుగా నుండిన ప్రొ॥ జాన్ కోట్‌మెనుగారు భారతదేశ ఆహారసమస్య విషయమై మాంచెస్టరు గార్డియను పత్రికకు లేఖ వ్రాయుచు ఉన్నధాన్యమును సరిగా పంపకము చేయకపోవుటచేత భారతదేశములో నిట్టి దుస్థితి యేర్పడెనుగాని ధాన్యము నిజముగా కొరవడుటవల్ల యేర్పడలేదను నమ్మకము వెలిబుచ్చుచున్నారు.

దుస్థితియేర్పడిన ప్రాంతములలో సహాయ కార్యములకు కలిగిన ఆటంకములను వివరించిన మీదట కోట్‌మెన్‌గారిట్లు వ్రాయుచున్నారు:—

అత్యవసరసమయములలో చర్యగైకొనుటకు రాజ్యాంగ విధానముద్వారా కేంద్రప్రభుత్వమువారికి అధికారము లున్నమాట వాస్తవమే. ఐనప్పటికి, చాలా అననుకూల పరిస్థితులలో నున్న ఒకటి రెండు రాష్ట్రములలో తప్ప తక్కినరాష్ట్రములలో నెప్పుడు ధాన్యము అదనముగా నుండని భారతదేశము వంటి దేశములో కేంద్రప్రభుత్వమువారు చర్యగైకొనుట చాలాకష్టమని స్పష్టము కాగలదు. ప్రస్తుత దుస్థితి తొలగనిచో రాష్ట్రీయాధికారులకును, భూస్వాములకును కష్టము కలిగినను లెక్కజేయక కేంద్రప్రభుత్వమువారు జోక్యము కలిగించుకొనవలసియుందురు. కాని వారు చాలా జాగ్రత్తగా వ్యవహరింపవలెను. ఈ దేశములో సైనికులాంక్ షైరు, యార్కుషైరువంటి ప్రదేశములనుండి లండనుకు ధాన్యము పంపదలచో ప్రభుత్వమువారు చాలా జాగ్రత్తగా వ్యవహరింపవలసి యుందురు. ప్రస్తుతము బెంగాలులో నేర్పడిన కొరతను తొలగించి, ప్రజల జీవికకు సరిపోవు ఆహారధాన్యములను పంపుపని అసాధ్యము కాదు. బర్మా బియ్యము 1500 వేల టన్నులు తగ్గిపోయినను యింతవరకు 100 వేల టన్నుల బియ్యము బెంగాలుకు పంపబడినవి. ప్రతిరోజు 1,700 టన్నుల పంజాబు గోధుమలు బెంగాలు వెళుచున్నవి. ఇండియాప్రభుత్వమువారు యికముందు గైకొనగల చర్య పరిమితమని ఈ లెక్కలవల్లను, యితర లెక్కలవల్లను, రేషనుచేయబడిన ప్రాంతములలోను, సరకు స్వాధీనము చేసికొనుటలోను గల గొప్పచిక్కులవల్లను బోధపడగలదు. ఐనను బర్మాయుద్ధము సమీపించుటచేత, ఆహారసరఫరాకు తోడ్పడుటకు ఇండియాప్రభుత్వమువారు సైనికులను, సైనికరవాణా శకటములను ఉపయోగించువిషయమాలోచింపదగును. దొంగవ్యాపారము చేయువారిని అరికట్టుటకు పోలీసులను, ఇతర రాష్ట్రీకులయందలి సివిలియనులను ఉపయోగింపవచ్చును. కలకత్తా కార్పొరేషనువారును బెంగాలు నాయకులును తమరాజకీయాభిప్రాయములతో సంబంధములేకుండ అత్యవసరమగు సహాయ కార్యములకు పూనుకొననియెడల (ఇట్లు పూనుకొనుట వారిధర్మము) కేంద్రప్రభుత్వమువారు అవసరమగు సర్వాధికారములను గైకొనవలెను. ఇట్టి చర్యలను భారతప్రజలు మాత్రమే గాక అన్యదేశ ప్రజలుగూడ సమర్థించెదరు. ఈ చర్యలలో నన్నింటినిగాని, కొన్నిటినిగాని అమలుచేయుటవల్ల భారతదేశ స్థితిగతులు కొంతవరకైనను చక్కబడును.

యుద్ధానంతర కార్యక్రమం

బ్రిటనుకన్న అమెరికా వెనుకబడెనట!

న్యూయార్కు, సెప్టెంబరు 30:—

యుద్ధరంగాలు చూసి, తిరిగివచ్చిన అమెరికన్ సెనెటర్లు అమెరికా ప్రభుత్వ కార్యవర్గానికి ఒక విన్నపాన్ని పంపుతారు. రాజకీయప్యూహాలలోనూ, ఆర్థిక నిర్మాణంలోనూ బ్రిటనుకన్న అమెరికా సంయుక్తరాష్ట్రాలు వెనుకపడినవనీ, బ్రిటనుయొక్క యుద్ధానంతర కార్యక్రమం తాత్కాలికమైనదే ఆచరణలోకి వచ్చినదనీ స్తోందనీ ప్రపంచంలోని పెక్కు సమస్యల ఎడ అమెరికావైఖరి ఏమో తమకు బోధపడటంలేదని ఈ సెనటర్ల ఆదుర్దా అని వాషింగ్టన్‌నుంచి వచ్చిన రాయిటర్సు వార్త చెబుతోంది.

చిల్లరకరవు - రైల్వే రేట్లు వెంచుట

మదరాసు, అక్టోబరు 1:—

దక్షిణ ఇండియా రైల్వే కంపెనీవారు మదరాసు తాంబరముల నుండి స్టేషనులకు రైలుఛార్జీలు పెంచిరి. కనీసం టికెట్టు 0-1-0 గను తరువాత 1½ అ. 2 అ. 2½ అ. 3 అ. చొప్పున రేట్లు ఉండును గాని, కొని మూడుకాస్లుండవు. చిల్లరకానులు దొరకనందున యిట్లుచేసినట్లు తెలుపుచున్నారు. ఈరేట్లు నేటినుండి వర్తించును.

కాశీజిల్లాలో వరదలవల్ల దుస్థితి

పండిత మాలవ్యాగారి విజ్ఞప్తి

కాశీ, సెప్టెంబరు 30:—

పండిత మదనమోహన మాలవ్యాగారు నేడు కాశీనుంచి యీరీతిగా ఒకవిజ్ఞప్తిని చేశారు:—

ఈ మధ్య కాశీజిల్లాలో మిక్కిలి కొప్పవర్షాలు కురిశాయి. అందువల్ల వరుణవదికి యిదివరకెన్నడూ కూడా రానంత హెచ్చుగా అపారమైన వరద వచ్చింది.

ఈ వరదవల్లను నావలవల్లను కాశీనగరంలోను కాశీజిల్లాలోను అపరిమితమైన నష్టం కలిగింది. అనేక వేలమంది ప్రజలకు వారి గంటిమీదవున్న బట్టలు తప్ప తక్కిన సొత్తులన్నీకూడా పోయాయి. వారు చాలా దురవస్థల ననుభవిస్తున్నారు. వీరికి వెంటనే దేశీయులందరున్నూ కూడా సహాయం చెయ్యవలెను. వీరు మళ్లీ బ్రతుకు తెరువు చూచుకోవడానికికూడా ధర్మాత్ములు వీరికి వెంటనే సహాయం చెయ్యవలెను.

సెంట్రలు రిలీఫుకమిటీ అనే పేరుతో కాశీలో ఒక సంఘంవుంది. దీనికి జ్యోతీ భూషణ సుప్తగారు అధ్యక్షుడు. శ్రీ ప్రకాశగారు ఉపాధ్యక్షుడు ప్రజలలుకురుకాగారు కార్యదర్శి. బాబూలాలు ధనధానియాగారు కోశాధికారి ఈసంఘం వారిదివరకే పనిని పారంభించారు. ఇప్పటివరకు యీసంఘం వారికి 30,000 రూపాయలు లభించాయి ఇంకా చాలాధనం కావాలి గనక దేశీయులు తాము పంపదలచిన ధనము ధాన్యములు మొదలైన వాటినన్నిటిని యీసంఘంవారికి వెంటనే పంపగోరుతాను.

సెనెటర్ డిఫెన్సుకౌన్సిలు

న్యూఢిల్లీ, అక్టోబరు 1:—

దివాన్ బహదూర్ యం. సి. రాజాగారు చనిపోవుటవల్ల జాతీయ దేశరక్షణ సంఘములో ఖాళీఅయిన స్థానమునకు రావు బహదూర్ శివరాజ్‌గారిని వైస్రాయిగారు నియమించారు.

రష్యా యుద్ధం

(1-వ పేజి తరువాయి)

నుంచుచున్న జర్మను పటాలములతో రష్యనులు పోరాడుచున్నారు. ఇచట 3 రోజులనుండియు యుద్ధం జరుగుచున్నది. ఇతర రంగములనుండి ఇచటకు జర్మనులు కొత్తసేనలను తీసికొనివచ్చుచున్నారు. కాని ప్రయోజనం లేకుండా పోవుచున్నది. రష్యను దాడికి జర్మనులు ఆగలేకుండా ఉన్నారు.

పోలెండు సరిహద్దుల మీదకు రష్యను దండయాత్ర

స్మోలెన్స్కు నగరం రష్యనుల వశమైనదనాటినుండి నేటివరకు అనగా 6 రోజులనుండి రష్యనుసేన వైటురష్యాలోనికి అపారపారావారంగా ప్రవేశించుచున్నది. అచటనున్న జర్మనుసైన్యాన్ని పూర్తిగా ధ్వంసంచేసి పటాపంచలుచేసి పోలెండు సరిహద్దుకున్నా బాల్టిక్కురాజ్యాలకున్ను రష్యను సేన త్రోసికొనిపోవుటకు బ్రహ్మాండమైన దండయాత్ర సాగించుచున్నది. అందువల్ల వైటురష్యాలోని గోమెలు నగరమున్ను వైటెస్కున్ను రష్యనులవశమగుటకు సిద్ధంగా ఉన్నాయి. గోమెలు తప్పకుండా వారి వశము కాగలదు. వైటెస్కుకూడా వారి వశమైతే ఉత్తరరంగంలోని రష్యనేతర కొత్తజీవం పోసినట్లగును.

వైటురష్యాకు ముఖ్యపట్టణమైన విన్నిట్సా నగరమునకు పోయే రైలుమార్గం మీద నున్న క్లోబిను రష్యనువశమైనది క్లోబినునుంచి తూర్పుగా 52 మైళ్లలో ఉన్న బోల్వి సెనిట్సా పట్టుకొనుటకు రష్యనులు పోవుచున్నారు.

గోమెలు రష్యనువశం కానున్నది

స్మోలెంస్కుపున్నూ కీవుకున్నూ నున్న నున్న రైల్వేజంక్షను అగు గోమెలు రష్యనుల వశమగుటకు సిద్ధంగా ఉంది. జర్మనులు ఇతర రంగములనుండి ఇచటకు కొత్తసేనలను రప్పించుచున్నారు. ఇచటి గత 2 దినములనుండియు చాలా భీకరయుద్ధము జరుగుచున్నది.

క్రిమెంచెంగు తగులబడుచున్నది

కీవునైపుకు పోవుచుండిన రష్యనులు క్రిమెంచెంగు పట్టణమును ఆక్రమించిరి. కాని జర్మనులు ఆ పట్టణమును తినులబెట్టి పారిపోయిరి. క్రిమెంచెంగు ఇంకను అగ్నిజ్వాలలతో తగులబడుచునే యున్నది. కాని యిచట జర్మనులు విడిచిపెట్టిపోయిన వేలకొలది మోటారులారీలు రష్యనుల వశమైనవి. చాలా టాంకులుకూడా ఇచట జర్మనులు విడిచిపెట్టిపోయిరి. నీపరునదిని దాటించి తీసికొనిపోవుటకు అవకాశం వారికి లేకపోయెను.

జర్మను నష్టం

సెప్టెంబరు 29 తేదిని రష్యాలోని అన్ని యుద్ధరంగములలోను 87 జర్మను విమానాలున్ను 95 జర్మను టాంకులున్ను నాశమైనవి.

స్థానిక వార్తలు

రాకపోకలు

మదరాసు, అక్టోబరు 1:—

తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సర్ బెరీమాకెట్‌గారు నిన్న రాత్రి కలకత్తాకు, న్యా॥ ఏ. బయర్సుగారు ఉదకమండలమునకు, న్యా॥ కుప్పస్వామిఅయ్యరుగారు తాయంబత్తూరుకు, శ్రీ సి. రాజగోపాలాచారిగారు శంకరిదుర్గమునకు వెళ్లిరి.

ఫిల్ము నిషేధం

చాండ్లియను ఫిల్ములో కొన్నిభాగాలు జాతీయనాయకులకు సంబంధించినవి. చెన్నరాష్ట్రంలో ప్రదర్శింపరాదని ప్రభుత్వం వారు ప్రకటించిరి.

టైరు రేషనింగు

మోటారు స్పేరిటుటైరు రేషనింగుఆర్డరు ప్రకారం రాష్ట్రీయాధికారవర్గమును గవర్నరుగారు మార్చిరి. రెవెన్యూబోర్డు రవాణ సభ్యుడు ప్రావిన్షియలు రేషనింగు అధికారిగా నుండును. వారి కార్యదర్శిగ బుషైరు గారు ఉందురు. వేరొక అసిస్టెంటు కార్యదర్శి నియమింపబడెను.

ఆంధ్ర సెనెటర్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెటుసభ్యులు ఆకడమికు కౌన్సిలు యిపుడున్నవారు 1944 సెప్టెంబరు ఆఖరువరకును, సిండికేటుసభ్యులు 1944 అక్టోబరు 30 వరకును సభ్యులుగ ఉండేటట్లు విశ్వవిద్యాలయం చట్టమును ప్రభుత్వం వారు సవరించిరి.

మదరాసు విశ్వవిద్యాలయం మదరాసుకు 10 మైళ్ల వెలుపల గూడ కాలేజీలు స్థాపించి డిగ్రీలు యిచ్చుటకు అధికారమిచ్చుచు, మదరాసు విశ్వవిద్యాలయచట్టం సవరించబడెను.

అడ్వైయిజరుల మార్పు

మదరాసు గవర్నరుగారి ప్రథమ అడ్వైజరు సర్ జి. టి. బోసుగారు అక్టోబరు 4 వ తేదీ నుండి సెలవు తీసుకొని, 17 వ తేదీ నుండి 6 వారాలు సెలవు తీసుకొని ఆ పైన పింఛను గైకొందురు వారు నవంబరు 17 వ తేదీన కొచిను దివాను పదవి స్వీకరింతురు.

వారి స్థానే సర్ హ్యూహుడుగారు ప్రథమ అడ్వయిజరుగ అక్టోబరు 4 వ తేదీ సోమవారము చార్జి పుచ్చుకొందురు. వీరు బోసుగారు నిర్వహించుచున్న శాఖలే (ప్రజా, ఫినాన్సు, రెవెన్యూ) పరిపాలింతురు. ఇతర అడ్వయిజరుల పనులలో ఏమి మార్పు లుండవు.

బర్మావర్తకులు

బర్మాకాందిశీకులలో వర్తకుల ప్రతినిధులు టి. ఆశీర్వాదంగారి నాయకత్వమున, ఇండియాప్రభుత్వ కార్యదర్శియగు జి. ఎస్ బోజుమనుగారిని దర్శించి ప్రణాళికనిచ్చారు చేసిరి. బర్మాలో నష్టపోయిన ఆస్తులకు గొంతయిన పరిహారమియవలెననియు, కాందిశీకులకు యిస్తున్న అలవెన్సులు యుద్ధం జరుగుతున్నంతకాలం యివ్వవలెననియు, ప్రభుత్వంవారు చేస్తున్న బర్మాప్రభుత్వ పత్రిక అన్నిభాషలలో ప్రకటించాలనియు కోరిరి. బోజుమెనుగారు ఆలోచిస్తానని రి.

దక్షిణ ఇండియా వాణిజ్యసంఘమువారు ప్రణాళికను చర్చించుచు బోజుమనుగారి త్వరలో బర్మా కాందిశీకులందరి జనాభా తయారుచేస్తున్నామనియు, రాష్ట్రవారీగా అలవెన్సులు ఎంత యిస్తున్నారో ప్రకటించమనియు తెలిపిరి. కాందిశీకులకు ఉద్యోగాలు యుద్ధంగా యివ్వాలని ప్రభుత్వశాఖలకు సూచించలేదు గాని, వారిదరఖాస్తులు ప్రభుత్వశాఖల యజమానులకు పంపుదున్నామనిరి. ఈ దేశంలో వర్తకులకి కాందిశీకులకు లైసెన్సులు యిస్తున్నారు. కాని ఎంతో దినముతి వ్యాపారాలకు యివ్వలేమనిరి.

సింహళంతో ఎమ్బ్రేమను ఒడంబడిక యుద్ధం ముగిసేవరకు చర్చింపబడదనిరి. సింహళం కూలీల కనీసవేతన నిర్ణయం అచట ప్రభుత్వంతో సంప్రదించి సౌమ్యంగా జరుపనెంచితిమనిరి.

బోజుమనుగారు సింహళంపోతున్నారు.

శ్రీ॥ శ్రీ॥ రామానంద చటర్జీగారి ప్రశంస

కలకత్తా, అక్టోబరు 1:—

కీర్తిశేషులైన రామానంద చటర్జీగారిని ప్రశంసించుచు అమృతబజారు పత్రిక యిట్లు వ్రాసెను:—

భారతదేశంలోని పత్రికా ప్రపంచంలో ఆయన భీష్ముని వంటివారు. గాఢమైన దేశభక్తుడు. కాని, ఆయన వ్రాతలు అభిమానావేశమే ప్రధానంగా పుంఖానుపుంఖముగా యుక్తియుక్తంగా సహేతుకంగా వాదించేవాడు. అభిమానావేశంతో వాదించేవాడు కాడు.

హిందూస్థాన్ స్టాండర్డుపత్రిక యిట్లు వ్రాసెను:- పత్రికా సంపాదకులలో ఉన్నతస్థానమును గడించినసమర్థుడు. ఆయన ఏవిషయంలో పూనుకొని ప్రవేశించినప్పటికీ, దానిని శోభింపజేసేవాడు. అల్పలాభాలకు ఆత్మస్వాతంత్ర్యమును అమ్ముకొనే మనిషికాడు. ఎంతో కఠినంగా ఉండేవాడో అంత సౌమ్యంగా సరసంగా ఉండేవాడు. కష్టసాధ్యమవలెననే భావంతో ఆయన ఎప్పుడూ ప్రవర్తించలేదు.

గంగానంగమంలో పడవ ప్రమాదం

17 గురు కనిపించటంలేదు

కాశీ, సెప్టెంబరు 30:—

వరుణ, గంగాసంగమం దగ్గిర మోసాన్ ఘాట్‌లో నిన్న ఒక పడవ మునిగిపోయిందట. అందులో 18 గురు ఉన్నారనీ ఒక్కడు మాత్రమే రక్షించబడ్డాడనీ, మిగిలినవారంతా ప్రవాహవేగంలో కొట్టుకుపోయారని భయపడుతున్నారు. అధికారిత్యా ఇందుకు, ఆధారం ఇంతవరకూ రాలేదు.

12 ఏండ్ల సర్టిఫికెట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:—

అక్టోబరు 1 వ తేదీనుంచి సేవింగ్సు బ్యాంకులు ఉన్న పోస్టాఫీసులలో పదేళ్ల డిపెన్సు సేవింగ్సు సర్టిఫికెట్ల బదులు 12 ఏండ్లవి అమ్ముతారు.

నోటీసు

బెజవాడ కాపురస్థుడు గుండా సుబ్బారాయుడు యీక్రింది ప్రకటన ద్వారా తెలియజేయునది:—

నా అవిభక్త దత్తతకుమారుడు గుండా కృష్ణమూర్తి నావిషయమై ది 24-9-43 తేదీన పత్రికలో యీపత్రికలో ప్రచురణచేసిన ప్రకటన సర్వాబద్ధము అయియున్నది. నాకు యిప్పటికి 70 సం॥రముల వయస్సు కలదు. నేను 50 సం॥రములనుంచి యినుపవ్యాపారము చేయుచూ, చాలా చరస్థిరాస్థులను సంపాదించియుంటిని. నాకు ఎట్టిసంతానము లేనందున గుండా కృష్ణమూర్తిని 25-4-1920 తేదీన దత్తత చేసుకొని, ఉపనయన వివాహాదులు జరిపి విద్యనేర్పి వృద్ధిలోనికి తీసుకొనివచ్చితిని. నా ఆస్తియావత్తు నా స్వార్జితము అయినందున నా ఆస్తివిషయములో ది 21-3-1925 తేదీన ఒక విలునామా వ్రాసి రిజిష్టరీచేసియున్నాను. సదరు విల్లునుబట్టి నా భార్యకు కొంత ఆస్తిన్నీ, నా దత్తతకుమారునకు కొంత ఆస్తిన్నీ, శేషించిన యావదాస్తి బెజవాడలో ఒక ధర్మసత్రముక్రిందకు సంక్రమింపజేయుగా నా దత్తతకుమారుడు అనూయాపరుడై సదరు సత్రమునకు వ్రాసిన ఆస్తిని తాను ఏదో విధముగా కాజేయవలెననే తలంపుతో నన్ను అనేక బాధలు పెట్టినంతలో మావుభయుల మధ్య సివిలు, క్రిమినలువ్యవహారములు జరిగి, సదరు మధ్యవర్తులు ఎం॥ గోపాలకృష్ణయ్య, యినుపకుతికె సుబ్బరామయ్య గారలు మా తగాదాలు పరిష్కరించి నా యావదాస్తిన్నీ మా వుభయులకు చెరిసగము పంచిరి. ఆ విధముగా 21-8-1928 వ తేదీన ఫారిఖత్తు వ్రాసుకొని రిజిష్టరు చేసుకొనివుంటిమి. తదాది ఎవరివాటావారు అనుభవించుచుండగా నావాటాకురాబడిన బాకీలు తీరుమానం నిమిత్తము నాకు, నా దత్తత కుమారుడు, తనబావమరది కుమారుడు లంకశెట్టి వెంకట సుబ్బారావుగారిచేత కొంత అప్పు యిప్పించి నన్ను ఏదోవిధముగా అవమానం చేయుతలంపుతో సదరుబాకీనిబట్టి నామీద క్రిమినల్ కేసు పెట్టి, నా ఆస్తిని వేలంకు తెప్పించి వేలంలో నేను నా చిరమిత్రుడైన యినుపతికె సుబ్బరామయ్యగారి సలహా, సహాయాలతో నాతాలూకు కొంత ఆస్తి అమ్మి, గొంతసొమ్ము సింగరాజు మల్లపరాజు, యినుపకుతికె చెంచు లక్ష్మమ్మగార్లవద్ద బాకీచేసి, సదరు డిక్రీ బాకీన్నీ మరికొన్ని వల్లర బాకీలన్నూ తీర్చియున్నాను. నాకు సదరు పైరెండు బాకీలుకాక ఎట్టి యితర ఋణములులేవు. యిట్టి స్థితిలో నా భార్య సుమారు ఒక సంవత్సరముక్రిందట చనిపోయిందున, నాకు సంసారమునందు విముఖత కలిగి, చిరకాలమునుంచి నాకున్న ఉద్దేశ్యము ననుసరించి నాతాలూకు యావదాస్తి బెజవాడలో మా దంపతుల యిద్దరి పేరున ఒక ధర్మసత్రం స్థాపించుటకు నిశ్చయించి నా ఆస్తిని బెజవాడలో గుండా సుబ్బారాయుడు, ముత్యమాంబ రామసత్రం అనుపేరుతో ఒక సత్రంకట్టించి, సదరు సత్రంపోషణకు నా ఆస్తిని settle చేసి, సదరు సత్రం management విషయములో నాకు సహాయముగా యినుపకుతికె సుబ్బరామయ్యగారిని యేర్పరచుకొని ఒక రిజిష్టరీ దస్తావేజు ది 31-8-43 తేద

డైల్యూటెడ్ ప్యూర్ సెల్ ఆసిడ్ 1300 స్పె. గ్రావిటి. రైలు ఛార్జిచేరి రూ.14/12. బుడ్లుక్రింద కనుపరచబడిన చోట దొరకును.
విశాఖం అండ్ కంపెని,
56 రామస్వామినీధి, మన్నడి, మద్రాసు.

రు. 1500 లు బహుమతి
సిద్ధశక్తి కవచం
• దీనిని ధరించినచో శత్రువులు సైతము మిత్రులై మిక్కిలి ప్రేమింతురు. వ్యాపారంలో లాభం, వ్యాజ్యం, పరీక్షలలో జయం, ఆరోగ్యాభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం కలుగును. దుష్టగ్రహాల శక్తి నశిస్తుంది. పేరుప్రతిష్టలు కలుగును. యిష్టం వచ్చిన పెళ్లి జరుగుతుంది. పిల్లలు లేకుండా వున్నవారు పిల్లలు కావాలను కుంటే, స్త్రీ ఒకటి, పురుషుడొకటి కవచం ధరించాలి. వెల రాగికేసుది. రు. 1-15-0 (మూడు రు. 5/-) వెండికేసు రు. 2-12-0. బంగారు కేసు. రు. 5-15-0. ప్రత్యేకం నెం.5 రు. 6-12-0. పోస్టేజి వేరు.
ఇది బూటకమని బుజువుచేయువారికి రు. 1500/-లు బహుమతి. గుణం లేకపోతే ఖరీదు వాపసుచేయబడును. 2 (2-79)
RISHI JOTISH ASHRAM,
Halka No. 22, (A. P.) Amritsar.

ఇండియన్ బ్యాంకు
లిమిటెడ్
హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.
లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాకం.
మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్య మైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.
అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిస్యూచేయబడి చందాచేయ బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము (30-6-43) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా
సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- లు నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వ బడును.
ఎన్. గోపాలఅయ్యర్,
శెక్రటరీ.

కుష్ఠు, బొల్లివగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

నోటీసు

(మ॥ డి॥ ము॥ ఆక్టు 1920 నందలి 78-వ సెక్షను ననుసరించి) గవర్నమెంటువారి వుత్తరువు నెం. 3536 L. A. 23-11-42 మేరకు మదరాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టు నందలి 81-వ సెక్షన్ క్రింద బళ్లారి మునిసిపల్ కౌన్సిలువారు తమ 22-9-43 తేదీన 193-వ నెంబరు తీర్మానమునందు బళ్లారి మునిసిపలు సరిహద్దులలో వున్న యావత్తు బయలు స్థలములు మరియు భూములపయిన హాలి వేసియుండు ఆస్థిపన్నుల దామాషాను ఈ క్రింది నమూడు షెడ్యూలునందు కనుపరచిన రేట్లు మేరకు 1-4-44 నుంచి అమలులోనికి వచ్చునట్టి సవరణలు చేయునదిగా నిర్ధరించియున్నారను సంగతి ఇందుమూలముగా యెల్లరకు తెలుపదమయినది.

ఏదైన ఆక్షేపణలు వున్న పక్షమున నోటీసు ప్రచురించిన తేదినుండి వకనెల దినముల లోపుగ వ్రాతమూలకముగా దెలుపుకొన్న అర్జీలను కౌన్సిలువారు విచారణకు తీసుకొనెదరు.

ప్రాంతపు పేర్లు. (కౌన్సిలువారు సవరించిన రేట్లు-6 నెలలకు)

1 (a) జిల్లా కోర్టువద్దనుండు రైల్వే లెవెలు క్రాసింగు నుంచి హత్యశాల మార్గమును కలియు వరకు పోవు బెంగుళూరు రోడ్డునకు చేరిన బయలు స్థళములు.	0-15-0
(b) లేరుపేఠి ట్రంకురోడ్డునుండి బొమ్మనహాళు రోడ్డువరకు పోవు రోడ్డునకు చేరిన బయలు స్థళములు.	
(c) బ్రాహ్మణపేఠి ట్రంకురోడ్డునుండి గణేశగుడిపేఠి వరకు పోవు రోడ్డువరకు చేరిన బయలు స్థళములు.	
(d) పశువుల ఆస్పత్రినుండి జనరల్ ఆస్పత్రివరకు పోవు ట్రంకు రోడ్డునకు చేరిన బయలు స్థళములు.	
2 (a) కంసాలిపేఠి ట్రంకురోడ్డునుంచి బొమ్మహాళు రోడ్డుకు పోవు రోడ్డునకు చేరిన బయలు స్థలములు.	0-10-0
(b) 1 నుంచి 4, 7, 8, 10 నుంచి 12 వార్డులందుండు యావత్తు బయలు స్థళములు.	
3 (a) 1, 2 బాబులలో చేర్చిన భూముల వినహా 5, 15, 13, 16, 21, 22 వార్డులందలి యావత్తు బయలు స్థళములు.	0-5-0
(b) బూట్టరు పంపింగు స్టేషన్ నుంచి ఖానీటా నాగ్రకు పోవు కవులు బజారు రోడ్డునకు చేరిన బయలు స్థళములు.	
4 (a) బూట్టరు స్టేషను నుండి కవులుబజారు రేడియో స్టేషను వరకు పోవు ట్రంకురోడ్డునకు చేరిన బయలు స్థళములు,	0-2-6
(b) టవును ప్లానింగు స్కీములో చేర్చబడిన లేక యికముందు చేర్చ బోవు అన్ని బయలు ప్రదేశములు. 9, 6, 14, 17, 18 వార్డుల లోని పై 1 నుంచి 3 బాబులలో చూపినవి వినహా మిగత యావత్తు స్థళములు.	

5. తక్కిన బయలు స్థళములన్నియు ప్రతియొక 320 చదరపు గజములు లేదా అందలి భాగమునకు రు. 0-2-6 లకు ఎక్కువ గాక రు. 0-0-6 కంటె తక్కువగాక ఎక్సెస్ట్యాటిస్ అథారిటీగారికి సరియని తోచిన మేరకు పన్ను విధించడమవును.

నోటు:—1. పై రేట్లు అంతర్భాగముల విలేవారి హాలి వేయబడిన ఆస్తిపన్ను విలేవారి మేరకు చేయబడును.

సాధారణ పనులకు పన్ను నూటికి సం॥నకు	10
నీటి మరియు మురికి నీటికాలువల వసతి పన్ను	7
పాకి పన్ను	2
దీపము పన్ను	1

2. ఏదయినా సర్వే నెం. రోడ్డునకు సంబంధించని యెడల అట్టి స్థళమును యే తరగతి క్రింద పన్నునకు లేవలయునునది కమీషనరుగారు నిర్ధరించెదరు.

3. పైన వివరించిన రేట్లు ప్రతి 320 చ. గ. లేదా అందలి భాగమునకు వర్తించును.

4. పై భూములు ప్రత్యేకముగా యుండి, 320 చదరపు గజములకు తక్కువ యుండిన వాటికి ఆస్థిపన్ను లేదు.

మునిసిపల్ ఆఫీసు, బళ్లారి,
ది 28-9-43.

కె. వెంకట్రాద్రి,
కమీషనర్.

అగ్ని, మోటారుకారు
భీమాకు
యునైటెడ్ ఇండియా
ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,
ఎస్ప్లనేడ్,
మద్రాసు.
టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

సాహిత్య పతనం

విద్యార్థులకు శ్రీ బి. వి. కృష్ణరావుగారి హితవు

మదరాసు, అక్టోబరు 1:—

ప్రభుత్వంవారి వృత్తివిద్యాపాఠశాల యందు (బ్రాడ్వే) ఆంధ్రవిద్యార్థి సంఘ ప్రారంభోపన్యాసము నొసంగుచు నిన్న సాయంకాలం శ్రీ భావరాజు వెంకటకృష్ణ రావుగారు విద్యార్థులందరు మన పురాణేతిహాస ప్రబంధాలను చదివినచో ఎంతో సహాయకారిగ నుండుననియు, విజ్ఞానాభివృద్ధికి తోడ్పడగలరనియు చెప్పిరి.

ప్రిన్సిపాలు ఎన్. ఎస్. రాజనుగారు అధ్యక్షత వహించిరి. వారును విద్యార్థులను ఉపన్యాసకులు అందరు ఇంగ్లీషులోనే ఉపన్యసించిరి.

బి. వి. కృష్ణరావుగారు యీ వత్సరపు ప్రారంభోపన్యాసము నొసంగుచు ముందుగ యీ వృత్తి విద్యాపాఠశాలయందు తెలుగు వారికి తావుదొరకడం దుర్లభంగా నుండెడి దనియు, నగరంలో కర్మాగారాలందు అప్రెంటిసు షిప్పు దొరికితేగాని యీ స్కూలులో సీటు దొరకని చిక్కును గూర్చి చెల్పుచు, మదరాసు నగరం ఆదిని ఆంధ్రులచేతనే స్థాపించి వృద్ధికి తేబడినను, నడుమను అరవలువచ్చి ఆక్రమించి, యిపుడు తమ పట్టువిడువకుండ యున్నారనియు, యిపుడిపుడు ఆంధ్రులు తిరిగి పైకివచ్చి తమ హక్కులను సంపాదించుచున్నారనియు, తెలిపిరి.

ప్రస్తుతం పరిశ్రమలు అభివృద్ధి చెందే కాలం కాబట్టి ఎక్కువ మంది ఆంధ్రులు యిటువంటి పాఠశాలలందు చేరి ఇంజనీరులుగ తయారయి, దేశాభివృద్ధికి తోడ్పడవలెనని.

ఏ విద్య నేర్చుచున్నప్పటికి విద్యార్థులకు పూర్వచరిత్రను మరువరాదు. ఆంధ్రులు సామ్రాజ్యములేలి, ఆంధ్రభాష రాజభాషగ నుండి, శిల్పనైపుణ్యముచే అనేక దేవాలయములు కట్టిరి. తిరిగి మన దేశానికి అట్టి గౌరవాధిక్యత చేకూర్చుటకు, మన పురాణేతిహాస ప్రబంధాలు, శ్రద్ధతో చదవాలి, మన విజ్ఞానం, ధర్మం నిలపెట్టాలి. అవి చదివి తెలుసుకొని వీలయినంత త్వరకు అనుసరించాలి. ప్రస్తుతం మనజాతి రాజకీయార్థిక సాంఘికంగా అధపన పడియున్నది. దాన్ని తిరిగి అన్నిరంగాల ఔన్నత్యానికి తీసుకరావడానికి, ప్రాచీన చరిత్ర తెలుసుకొని అనుసరించుట కుంచిదనిరి. శ్రీ కృష్ణరావుగారు యీ హితవొసంగుచు ఆంధ్రుల పూర్వోన్నత్యానికి నిదర్శనంగా కృష్ణదేవరాయల కాలంలోను, పతుబుషాహి, ఇబ్రహీంల రాజ్యములందు యెట్టి ఉన్నత గ్రంథములు అప్పటి సాంఘిక పరిస్థితులను వెలిబుచ్చునని అప్పటి మహాకవులచే రచింపబడినవి తెలుపుచు, సుమారొక ఘంటదీర్ఘోపన్యాసము నొసంగిరి.

కార్యదర్శి వందనము లర్పించుటతో సభ ముగిసెను.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు
దొరకు స్థలము:
శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
హెడ్డాఫీసు: ఏలూరు.
కేటలాగు, సలహా ఉచితము.


కత్తిపోట్లవలె నొప్పులు
ఏపని చేయుటకును అశక్తతను కలిగించి రాత్రిళ్లు నిద్రపట్టనీయక బాధించి కత్తిపోట్లవలె బాధను కలిగించు ఆ నొప్పులకు లిటిల్సు ఓరియంటల్ బామును వాడినంతనే మాయమగును.
తలనొప్పి, నడుమునొప్పి, చెవిపోటు, పండ్లపోటు, కీళ్లనొప్పులు మొదలైనవి, యీ దివ్యౌషధముతో నివారణ కాగలవు. ఈ ఔషధము అద్వితీయమైనది. ఒకమారుపయోగించిన ఎల్లకాలము ఉపయోగించుట కుత్సహించెదరు. No. 1
లిటిల్స్
ఓరియంటల్ బామ్

కీ॥ శే॥ ప్రొ॥ సూర్యనారాయణ శాస్త్రి

ఛాయాచిత్ర అవిష్కరణము

మదరాసు, అక్టోబరు 1:—

మదరాసు యూనివర్సిటీకి యూనివర్సిటీ ఉపాధ్యాయులు బహుమతిగా నొసగిన కీ॥ శే॥ ప్రొ. యస్. యస్. సూర్యనారాయణశాస్త్రిగారి ఛాయాపటమును సర్. యస్. రాధాకృష్ణన్ గారు నిన్న సాయంత్రం యూనివర్సిటీభవనమున బహిర్గతమొనర్చిరి.

అధ్యక్షత వహించిన వైస్ఛాన్సలరు డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదలార్యారు గారు మాట్లాడుచూ శ్రీ సూర్యనారాయణశాస్త్రిగారి అకాలమరణమువల్ల యూనివర్సిటీకి తీరనినష్టం కలిగెననిరి.

డా॥ అరీర్వాదంగారు డా॥ పి. యస్. గోకవాధంగారినుండి సందేశం చదివి శ్రీ సూర్యనారాయణ ప్రతిభ సామర్థ్యములను తత్వశాస్త్ర పరిజ్ఞానము వ్యాపింపజేయుటకు వారు చేసిన సేవను ఉద్ఘాటించిరి. సర్. యస్. రాధాకృష్ణన్ గారు కీ॥ శే॥ సూర్యనారాయణశాస్త్రిగారి ఛాయా చిత్రమును బహిర్గత మొనర్చుచూ వారి అద్వైత తత్వశాస్త్ర రచనలను ప్రశంసించారు. శాస్త్రిగారు విశేషవిజ్ఞానము ప్రతిభ ప్రదర్శించి ఖ్యాతికి వచ్చేసమయమున వారు చనిపోవుట కాలా విచారకరము. అయినను వారి తత్వశాస్త్రమున యెక్కువగా మెచ్చదగినంత విశేషపరిజ్ఞానమును చూపిరి. రాజమండ్రి యరంగములో సేవచేసేవారు పేరు ప్రతిష్ఠలు పొందేలాగున తత్వశాస్త్రజ్ఞులుగాని యితర కళారాధకులుగాని మన దేశంలో పేరు ప్రతిష్ఠలు అంతగా పొందుటలేదు. పరతంత్రులుగానుండు ప్రజలకు రాజకీయములు లనవసరమని వెనుక దక్షిణదేశములో ఒక న్యాయయూర్తి అభిప్రాయం తెలిపెను. పరతంత్రజాతికి రాజకీయములు తప్ప యితర విషయాలు అక్కరలేదని ప్రత్యుత్తరము పలుపబడెను. రాజకీయ స్వాతంత్ర్యము బడయుటకు ప్రజలందరు కలిసి దీక్షగా పనిచేయవలసిన తరుణమిది. మనదేశ పూర్వచరిత్రలోగాని, భవిష్యత్తులోగాని గర్వపడదగిన పదార్థములు ఉంటేనే మనకు దేశభక్తి అనుటకు తగుప్రోత్సాహము అవకాశము కుండును. తత్వశాస్త్రజ్ఞులు యితర కళారాధకులకు రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినను వారు తమ అదృశ్య పరిశ్రమ నీలలకల్ల దేశముయొక్క గొప్పదనము చాటిస్తున్నారు. ఈ కారణముచే శ్రీ సూర్యనారాయణ శాస్త్రిగారు చేసిన సేవలు మనము మరువలేమనిరి.

డా॥ టి. యం. పి. మహాదేవన్ గారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

పెనుకొండ "గగనమహల్ కేసు"

నిందితులు వదలివేయబడిరి

అనంతపురము, సెప్టెంబరు 30:

పెదకొండలోని "గగనమహల్" కున్న జిల్లాబోర్డు హైస్కూలు హాస్టలభవన భాగమునకు నిప్పంటించినారను నేరమునకు ఐ. పి. సి. 120 (బి), 436 సెక్షన్లనుబట్టి డిఫెన్సురూల్సుక్రింద ఛార్జిచేయబడుండిన కె. రామచంద్రప్పను మరి యిద్దరిని, అనంతపురంజిల్లా జడ్జిగారను శ్రీ కట్టమంచి భాస్కరరెడ్డిగారు నిర్దోషులుగ తలచి శిక్షనుండి విడవల వేసిరి.

1942 సంవత్సరము సెప్టెంబరు అక్టోబరు నెలల్లో వీరందరూ చట్టవిరుద్ధములగు కార్యముల చేయుటకై కుట్రలు పన్ని అక్టోబరు 20 వ తేదీన బోర్డు హైస్కూలు హాస్టలు భవనమునకును, స్కూళ్లకు డిప్యూటీ ఇన్స్పెక్టరు ఆఫీసు ఉంచియుండిన చారిత్రాత్మకమగు "గగన మహల్"నకును నిప్పంటించి నేరము చేసిరని వీరిపై ఆరోపింపబడెను. మొట్టమొదట పి. ఆర్. కేసుగా విచారణకు తీసుకొన్నప్పటికిని, తర్వాత అర్డినెన్సు రూల్సుక్రింద స్పెషల్ కోర్టులో విచారణజరిగెను. కాని ఫెడరల్ కోర్టువారి తీర్పు అనంతరం మరల ఈ కేసు పి. ఆర్. కేసుగా జాయింటు మేజస్ట్రేటుగారిచే పునః విచారింపబడి సెషన్సుకు కమిట్ చేయబడెను. ఈ విధముగా ఒక కోర్టునుండి మరియొక కోర్టుకు మార్చబడుచు సుమారొక సంవత్సర మీ రీతిగ జరిగెను. సెషన్సు కేసులో విచారణ జరిగిన తర్వాత నిందితులందరును నిర్దోషులని అసెసర్లు ఏకాభిప్రాయము తెలియచేసిరి. జడ్జిగారు కూడ వారి అభిప్రాయములో ఏకీభవించుచు వారిని విడుదలను వదలి వేసెను.

శ్రీ వార్తకని రామచంద్రరావు బి. ఎ. బి. ఎల్. గారును, శ్రీ ఆర్ హనుమంతరావుగారును నిందితులకుగాను వాదించిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 1:— 1-0 గం

పవరను 1-కి	(టోకు ధర)	54 8-
పవరను 1-కి	(చిల్లర ధర)	54-12-0
పెట్లా బంగారు	(తులం)	78-12-0
గోల్డు మూసా తు 1-కి		78-0-0
వీనువెండి తులము 100-కి	(రెడి)	125 4-0
వెండి తులం 1-కి		1 4 6

'గవర్నరుకు సర్. విజయా వాగ్దానం'

శ్రీ. ఆర్. సూర్యనారాయణగారి ఆక్షేపణ

మదరాసు, సెప్టెంబరు 30:—

మదరాసు గవర్నరుగారికి సర్ విజయాగారు రాయలసీమను గురించి వాగ్దానం చేశారన్న విషయమును గురించి పత్రికలలో జరుగుతున్న చర్చలసంబంధంలో సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీలో సభ్యుడైన ఆర్. సూర్యనారాయణరావుగారు నేడు యీ లాగు ఒక ప్రకటన చేశారు.

విఖ్యాతులైన యిద్దరు వ్యక్తులకు రహస్యంగా సంభాషణ జరిగినప్పుడు దానికి సంబంధించినవిషయాలను వారిలో ఒకరు రెండవవారి అనుమతిని పొందకుండా ప్రకటించ గూడదన్న నిబంధనను ప్రజలందరూ కూడా అంగీకరించియే వున్నారు. ఏమరుపాటున సర్ విజయాగారు దీనిని వుల్లంఘించారు. తామీలాగు వాగ్దానం చెయ్యలేదని వీరిపుడు ఆగ్రహంతో ప్రకటించడం నిరుపయోగమే. సర్ విజయాగారు ఏలూరులో యిచ్చిన వుపన్యాసమును యేలూరు విలేఖరి ఆంధ్రపత్రికకు పంపాడు. అది జూలైనెల 16 వ తేదీగల ఆంధ్రపత్రిక సంచికలో వెలువడింది. తమకున్ను గవర్నరుగారికిన్నీ జరిగిన సంభాషణలోని విషయాలను సర్ విజయాగారా సభలో బల్లడిచేశారు. రాయలసీమలోని ప్రజల అంగీకారమును నేడోరేపో తాము పొందుతామని తాము గవర్నరుగారికి వాగ్దానంచేశామని ఆ వుపన్యాసంలో సర్ విజయగారు చెప్పారు. గతి శీతంబరునెలలో సర్ విజయగారు విలేఖరులతో సంభాషించినప్పుడు "కొద్దిపాటి కురురుపాట్లను చేయవలసిమాత్రమే అవశిష్టంగా వుంది." అని తాము గవర్నరుకు తెలియచేశామని సర్ విజయగారు విలేఖరులతో చెప్పారు. ఈ సమయంలో సర్ విజయాగారితో యేకీభవించ జాలనివారు యీ వాక్యాలనుప్పుడు సరిగానే వుదాహరించారు. ఇందుకు వారిమీద సర్ విజయాగారు కంగెపోవగూడదు. రహస్య సంభాషణలోని విషయాలను ప్రచారం నిమిత్తం వెల్లడిచెయ్యడం వివేకవంతులకు తగినపని కాదు.

చతుర్థ ఆహారమహాసభ

అక్టోబరు 13 వ తేదీని ప్రారంభమగును

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:—

రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు సంస్థాన ప్రభుత్వాల ప్రతినిధులు హాజరగు నాల్గవ ఆహారమహాసభ ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ సభ్యుడు సర్. జే. పి. శ్రీవాస్తవగారి అధ్యక్షతను న్యూఢిల్లీలో అక్టోబరు 13 వ తేదీని ప్రారంభమై కొన్ని రోజులు జరుపను. ఆహారధాన్యాల కమిటీ సిఫార్సులననుసరించి దేశమంతటికి ఒకే ఆహారవిధానమను నిర్ణయించుటను గూర్చి ముఖ్యంగా ఆలోచన జరుగును.

మదరాసు రేడియో

(2-10-1943 శనివారం)

(వి. యు. యం. 211 మీ॥) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 సి. కనులం.

మ. 1-0 పిల్లలకుగాను ప్రసారం. 1-40 రికార్డులు. 2-5 వీణ. 2-10 సి. కనులం 2-30 ఏ. ఐ. ఆర్. వాద్యసంగీతం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై ప్రసారం. 5-0 రికార్డులు. 5-30 కే. ఆర్. గణపతి (మురళి) 5-15 రికార్డులు. 7-0 గులాం హుసేన్ సయ్యద్. 7-45 అప్పటికి ప్రకటించేకార్యక్రమం. 9-45 ఆంగ్లమునచర్చ. 10-0 నుండి 10-30 గులాం హుసేను సయ్యద్.

(60.98; మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0. 2-10 నుండి 2-30 మదరాసు 1 లో వలె 3-5 తెలుగులో వార్తలు.

(48.73 మీ.) సా. 4-30 నుండి 5-15; 5-30 7-0 మదరాసు 1 లో వలె. 7-0 యుద్ధగతి (తెలుగు) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె.

(60.98 మీ.) రా. 9-30 రికార్డులు. 9-45 నుండి 10-0 మదరాసు 1 లో వలె. 10-0 నుండి 10-30 యూరోపియను సంగీతం.

బెంగాలులో ధాన్యపు కరవు

(1 వ పేజి తరువాయి)

ప్రదేశం క్రింద లేదు వచ్చిన గాలివానవల్ల చాలా నష్టపోయింది. అక్కడకు బాపాగారు వెళ్లి నపుడు ఒక స్త్రీ ఆరేళ్ల కొడుకుతో గూడా వచ్చి కొన్నాళ్లుగా అన్నం మొహం చూడలేదని మొర పెట్టుకుంది. తన కొడుకును బాపాగారి కిచ్చేసి దానికి బదులుగా తనకో అణా ఉంటే అన్నం కొనుక్కుతేందు కిమ్మనమంది. ఆపిల్లవాణ్ణి రంగపురలో ఉన్న గోపబంధు ఆశ్రమానికి బాపాగారు పంపారు.

R.
మద్రాసునుంచి మీరు ఖాయంగా వెళ్లిపోతుంటే
మీ రేషనుకార్డును అసిస్టెంటు రేషనింగు ఆఫీసరుగారికి వాపసుచేయండి

పోడిమితో సరియైన
బిడ్డల
ఆహారము

గ్లాసులో పాలునాని, చక్కెరనాని కలపనక్కరలేదు. నేడి పిల్లలో కలిపిన చాలును. అందుచేత యిది మీరు కొనగలిగినట్టి, పోడిమియైన బిడ్డల ఆహారము.
వర్తకులందరివద్ద దొరకును.
ప్రొప్రయిటర్లు ధరలను పెంచలేదు.
Sunshine Glaxo
సన్‌షైన్ గ్లాక్సో

నవలలు-నాటకములు-కథలు-
నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమందలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.


ఎట్టి పరిస్థితులలోనైనను ఎక్సైడ్‌నే వాడుడు
Exide
Local Agents:— (653)
THE GENERAL ELECTRIC CO. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore, Coimbatore & Hyderabad.
స్టార్టు చేయుటకు & లైటుకు

ఇదే నిజమైన పొడుపు
బట్టల సబ్బు ధరకు
టాయిలెట్ సబ్బు

ఈ ప్రశస్తమైన టాయిలెట్ సబ్బు, మామూలు బట్టల సబ్బు కన్న యెక్కువ ఖరీదైనది కావనిన మీరు నమ్ముతారా? అట్లయినచో నేను యీగోద్రేజ్ టర్కిష్ సబ్బును వాడక సౌఖ్యము లాభములను పోగొట్టుకొనవలెను! దాని మధురమైన అలసిన నా శరీరమును యింత సుప్రసన్నత యీయనొడగూర్చునను! నెమ్మదిగానుండి బిటచిల మునిపింపు యితర సబ్బులవలె గాదు! ఈ 'దాల్' గ్రాండు సబ్బు యితర గోద్రేజ్ టాయిలెట్ సబ్బులవలెనే నూటికి నూరుపాళ్లు శుద్ధమైన సబ్బునియు లేపనము కలుపవలెను మూలికా తైలములతో (టాయిలెట్ సబ్బు చేయుటకవలసినరీతిగా) మిక్కిలి శ్రద్ధగా చేయవలసినదనియు చెప్పుదురు. బట్టల సబ్బులలోవలె నీటిలో 40 పాళ్లు నీళ్లుండవు. దాని మధురమగు పరిమళము నాసా నేత్రేంద్రియములకు ఆహ్లాదము కలిగించును. దాని ఆకారము కన్నుకింపుగా నుండును. మందుగానే నాకు తెలిసినట్లే, మామూలు గుడ్డలసబ్బు ఖరీదుకే దొరకు యీప్రత్యేక టర్కిష్‌బాత్ సబ్బు వాడక, యితర పనికిమాలిన సబ్బులతో నా మానవశరీరమును యింత హానిచేసికొనియుండెడివాడనుగను. నానను యెప్పుడు బాడకుండుటకన్న, అలస్యముగా వాడుటైనను మంచిది.

గోద్రేజ్ ఫ్యామిలి: చౌకధరకు శ్రేష్ఠమైన టాయిలెట్ సబ్బు. అర్ధనీయముగానుండి మంచి సువాసన వెదజల్లుచుండును.
నెం. 1 . నెం. 2
'పత్మ' . 'లాండర్'
లిండ(నెం) . ఫ్యామిలీ
టర్కిష్ బాత్
మెటింగ్ జిక్
మెటింగ్ 'లాండ్'
నూటికి నూరుపాళ్లు పరిశుద్ధమైనదనియు, వంయపులక్రొవ్వు చేరలేదనియు గ్యారంటీ యివ్వబడినది.
Godrej గోద్రేజ్
Turkish Bath
టర్కిష్ బాత్
టాయిలెట్ సబ్బు
గోద్రేజ్ సోప్సు లిమిటెడ్., బొంబాయి (3, ఫ్రామ్ స్ట్రీట్.)

పేప్రిన్

చిన్నడాక్టరు - స్వదేశీవస్తువు

దీనిని రుద్దినయెడల గజ్జి, గాయములు, పుండ్లు, నారిపుండ్లు, కరపాణి, చెప్పుకాట్లు, మొటిమలు (PIMPLES), బొబ్బలు, కత్తిగాయములు, తామర మొదలైనవి మాయమగును. ఇది రక్తస్రావమును నిలిపి నొప్పిని పోగొట్టును. ఇంతేకాక ఇంద్రజాలమువలె తేలునిమ్మరును పోగొట్టును.

½ ఔన్సు రు. 0-14-0. 1 ఔన్సు రు 0-8-0.

అన్ని అంగళ్లలోను దొరకును.

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, చికోటి - బెంగుళూరు సిటీ.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేనకువేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) రణుపు, తూ॥గో॥

- కళ్లను శుభ్రపరచును.
- దృష్టిని గుణపరచును.
- కన్నుల యెరుపును తగ్గించును.
- తలనొప్పి మాన్పును.

"అందుకోప్పిగా నున్నప్పుడు 'ఫ్రూటికో' బ్రహ్మాస్త్రము ఉత్తమమైన చికిత్స"

డాక్టర్ పి. ఎస్. ఐ. తిరువేంద్రము ఏప్రిలు. 2-7-0 పోస్టేజి ఉచితం.

పో. బా. 543, బొంబాయి.

సౌత్ యిండియా యేజంట్లు:

బ్రైట్ సన్ అండ్ కో., పో. బా. 1212, మద్రాసు.

అశోకా - వీట్

స్త్రీల జననేంద్రియాలకు అమోఘంగా గుణాన్నిచ్చు ఈదివ్యౌషధము అమూల్యమైన ఓషధులచే తయారు చేయబడినది. గర్భస్రావం, స్త్రీల గ్రంథుల బలహీనతను పోగొట్టుటలో మిక్కిలి ప్రశస్తమైనది. ఋతువ్యాధులకు బాగుగా పనిచేయును. మూత్రాశయరోగాలకు ఔషధరాజము. (8)

RAYMANN LABORATORIES, Post Box No. 12210 - Calcutta

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తెణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.
Post Box No. 630. :: Tele: 'OVERMATCH'

నాణ్యము, బరువు, చౌకధరలకు

రోషన్ సబ్బులనే తప్పక వాడుడు.

రోజ్ - ది రాక్సీ

కార్బాలిక్ 36%

సోల్ యేజంటు:—

ఆర్. ఎన్. రాజన్,
43, బందరు వీధి, మద్రాసు.

జఠరశూలయందు హార్లిక్సుయొక్క యుపయోగము

జఠరకళల (గాస్ట్రైటిస్) కొదలను జీర్ణకోశ సంబంధమైన వ్యాధులంగు జబ్బుపడితిలోనున్న జఠరమునకు శ్రమకల్పించక శరీరమును పోషించుట యనునది యొక పెద్దసమస్య.

ఈ పరిస్థితులలో ఘనపదార్థము గానున్న యాహారమును తీసికొనుట విషయమై పట్టి యాలోచనకూడ పడకిరారు. ద్రవరూపములైన చాల పదార్థములుకూడ కడుపు లోపలిభాగమును లేపి, బాధను వాంతులను కలుగజేయును.

కాని వాడియున్న జఠరము నమోఘముగా నుపశాంతి నొందించు ఆహారమొకటికలదు. ఆ ఆహారమే హార్లిక్సు. సర్వవిధములైన అజీర్ణ వ్యాధులందు డాక్టర్లు దీనినే వాడుడని సలహా నిచ్చెదరు. ఏలనన, హార్లిక్సు ఎంతో సులభముగా జీర్ణమగు బలవర్ధకమైన ఆహారము. హార్లిక్సు పరిపూర్ణమైన ఆహారము. హార్లిక్సు పోయిన ఆకలిని తిరిగి కల్పించును. నీరశించిన రక్తప్రవాహమునకు బలమును శక్తిని కలుగజేయును. మీరు వాడుకగా సరళ విచ్చు కెమిస్టుగాని, దుకాణదారునిగాని హార్లిక్సుకొరకు అడుగుడు.

హార్లిక్స్ స్వస్థతను వేగిరపరచును

No. H 4139

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

బందరు మునిసిపల్ సంఘం

బందరు, సెప్టెంబరు 26:— నిన్న సాయంకాలము స్థానిక మునిసిపల్ కౌన్సిలు సభ శ్రీ వి. యం. భీమరాజుపంతులు (జైస్సైర్మన్) గారి అధ్యక్షతను సమావేశమై విశాఖపట్టణమునకు ట్రాంధరు అయిన కమిషనరు శ్రీ పి. యస్. నాసుబేగ్ గారు మునిసిపాలిటికి చేసిన అమూల్యమైన సేవను నతించుచూ రికార్డు చేయుటకు ఏకగ్రీవముగా తీర్మానింపబడెను. ప్రథమమున 8 వ వార్డుకు పోటీ లేకుండ ఉపఎన్నికలలో ఎన్నుకొనబడిన శ్రీ యం. కామన్ గారు రాజభక్తిప్రమాణమును తీసుకొనిన తర్వాతి వైర్మన్ గారు కౌన్సిలర్లను 24 వ తేదీ చార్జి పుచ్చుకొన్న కమిషనరు జనాబ్ మహమ్మద్ అన్వార్ హుస్సేన్ సాహెబు గారికి ఎరుకబర్చిరి.

గుడివాడ కాంగ్రెసువాదికి శిక్ష

బందరు, సెప్టెంబరు 26:— గుడివాడ తాలూకా ముదునూరు గ్రామస్థుడు కాంగ్రెసువాదియు నగు శ్రీ నాగుళ్లపల్లి సీతారామయ్యగారు డిసెన్సరూలు 39 (6) క్రిందను ఆక్షేపణీయమగు రికార్డును ఉంచుకొన్నందు లెచ్చిన కేసును బందరు డిస్ట్రిక్టు మేజస్ట్రేటుగారైన శ్రీ టి. సుబ్రహ్మణ్యం మొదలియారుగారు విచారించి ముద్దాయి నేరస్థుడని తీర్పుచెప్పుచు నిన్నటి దినమున ముద్దాయికి నాల్గుమాసములు కఠిన ఖైదు విధించిరి.

బెజవాడ రాజకీయఖైదీ విడుదల

బెజవాడ, సెప్టెంబరు 27:— నిన్నటి సంవత్సరం ఆగస్టునందు అరెస్టు చేయబడి ఒక సంవత్సరం శిక్ష విధింపబడిన పోపరాజు బ్రహ్మాకందం గారి కుమారుడు గోపరాజు వెంకటరమణరావుగారు తమ శిక్షకాలం పూర్తిచేసి ఆలిపురం జైలునుండి విడుదల కాబడి నిన్న సాయంకాలము బెజవాడ వచ్చిరి. వీరు బాగా కులాసాగా నున్నారు.

కీ॥శే॥ భమిడిపాటి వీరనారాయణగారు

తుని, సెప్టెంబరు 27:— యీ హైస్కూలులో నిరుటివరకూ ఉపాధ్యాయుడుగా పనిచేయుచుండిన శ్రీ భమిడిపాటి వీరనారాయణగారు కుడాది గ్రామంలో మెదడుజబ్బువలన స్మృతితప్పి యీ నెల 21 తేదీని స్వర్గస్థులయిరి.

కీ॥శే॥ వెలగపూడి సరస్వతమ్మగారు

బాపట్ల, సెప్టెంబరు 27:— వారి స్వగృహము అత్రిభవనమందు శ్రీమతి వెలగపూడి సరస్వతమ్మగారు 21 దినముల జ్వరము తర్వాత నిన్న సాయంత్రము మరణించిరి. వారు మరణించునప్పటికి 51 సంవత్సరములు. ఆమె శ్రీయుత వెలగపూడి సుబ్బారావు పంతులుగారి (బాపట్ల బారిస్టరు) ధర్మపత్ని. శ్రీమతి సరస్వతమ్మగారు బాపట్లలో నడుపబడుచున్న యువతీ విద్యానిలయము మిడిల్ స్కూలు, యువతీవనితల ట్రైనింగుస్కూలు స్థాపన కర్త మానేజరు.

వినుకొండతాలూకా ఆంధ్రమహాసభ

వినుకొండ, సెప్టెంబరు 29.— వినుకొండతాలూకా సాధారణ సంఘ సభ్యుల సమావేశము 29 వ తేదీ వుదయం తాలూకాకైతుసంఘ ఆఫీసునందు సమావేశకర్తయైన శ్రీ టి. సీతారామయ్యగారి అధ్యక్షతక్రింద జరుపబడెను. ఈక్రింది కార్యనిర్వాహకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

1. శ్రీ బి. బి. టి. నాగేశ్వరరావు గుప్తాగారు (అధ్యక్షులు) 2. శ్రీ మద్దు వేంకటసుబ్రహ్మణ్యంగారు (ఉపాధ్యక్షులు) 3. జనాబ్ షేక్ చినఖాసిం సాహెబుగారు (కార్యదర్శి) 4. శ్రీ అనమల వేంకటేశ్వర్లుగారు (సహాయ కార్యదర్శి) 5. కార్యనిర్వాహకసభ్యులు: శ్రీ దోసపాటి శ్రీరాములుగుప్తగారు (కోశాధికారి) 6. శ్రీ బీదర్ల కోటిరత్నంగుప్తా గారు, 7. శ్రీ మాఘం కోటయ్యగారు, 8. శ్రీ ఎక్కల వేంకటరత్నంగారు, 9. శ్రీ దోసపాటి వెంకటసుబ్బారావుగారు, 10. శ్రీ పులవల పూడి నుల్లి కొణ్ణరావుగారు, 11. శ్రీ ఆకి వెంకటరామంతిరావుగుప్తాగారు.

మరి 10 మంది జిల్లాసంఘ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

కడప మునిసిపాలిటీ- క్షామనివారణకు విరాళం

కడప, సెప్టెంబరు 27:— ఈ దినం రావుసాహెబ్ పి. శేషయ్య శ్రేష్ఠిగారి అధిపత్యము క్రింద కూడిన మునిసిపల్ సమావేశములో రాయలసీమ క్షామ నిధికై రు 100/-న్ను వంగరాష్ట్ర క్షామ నిధికై 10 /-న్ను మునిసిపల్ ద్రవ్యమునుండి ఇవ్వవలెనని శ్రీ యస్. శ్రీనివాసాచార్యులవారు ఉపపాదించిన తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. మునిసిపల్ సిబ్బందికి కరువు అలవెన్సు ఇచ్చుటకై టోలు గేట్లు సుంకము ఘడువు ఉపయోగించుటకు అనుమతి ఇవ్వవలెనని ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానము అంగీకరింపబడెను.

నంద్యాలకు ధాన్యము సప్లయి

జిల్లాకలెక్టరు వద్దకు మున్సిపలుసంఘంరాయబారం

(మా విలేఖరులవద్దనుండి)

నంద్యాల, సెప్టెంబరు 26:— నంద్యాల పురపాలక సంఘ గత సమావేశమునందు, ఆహారధాన్యపు కొరతచే పౌరులు క్షోభించుచుండు యిబ్బందినిగూర్చి గావింపబడిన తీర్మానానుసారము (తీర్మానము ఆంధ్రపత్రికయందు ప్రకటింపబడెను.) రాయబారవర్గ సభ్యులు కర్నూలు జిల్లా కలెక్టరు అగు శ్రీ యం. శేషాద్రిగారిని, వారి మార్కాపురము మకాంనందు దర్శించి, నంద్యాల పౌరుల యిబ్బందిని గూర్చి విన్నవించిరి. ఆహారధాన్యపు కొరతచే పౌరుల ప్రస్తుతపు గుస్థితిని వివరించి, అవసరమగు ధాన్యములను వెంటనే నంద్యాల పురమునకు యితరజిల్లాల నుండి దెప్పించి, వాటిని విక్రయించు ఏర్పాట్లు గావించవలసినదిగా కలెక్టరుగారు కోరబడిరి.

రాయబారవర్గమువారు దెలియ పర్చిన దంతయును సాంతముగా నాలకించి, వారి విన్నపము ప్రకారము వుచిత రీతిని కోడ్పడ ప్రయత్నింతుమని కలెక్టరుగారు సమాధానమొసంగిరి. పశ్చిమ గోదావరిజిల్లా నుండి నంద్యాల పురమునకు ధాన్యపు దిగుమతిని జేయ ఏర్పాట్లు గావింతుమని దెలియపర్చిరి.

కడపలో బట్టంబియ్యము దిగుమతి నిషేధం

కడప, సెప్టెంబరు 27:— గ్రెయిను పర్ చేసింగు ఆఫీసర్లకుగాని లేక గ్రెయిను మూమెంటు ఆఫీసర్లకుగాని తెలియచేయని దే:- కడపజిల్లాలో బియ్యము దిగుమతిచేసుకొను వర్తకులు (కడపజిల్లా కోఆపరేటివ్ హోల్ సేల్ స్టోర్సుకూడా చేరి) తప్పనిసరిగా బియ్యముకొని లేక చిడుబియ్యముకొని ఈ జిల్లాకు దిగుమతి చేయగూడదనియు; అట్టి బియ్యము ఈ జిల్లాకు దిగుమతి చేయుచో ప్రత్యేగ్రెయిన్ కంట్రోలు ఆర్డరు క్రింద వారికి యొసగబడియుండు లయిసెంసులు రద్దుచేయబడునని కడపజిల్లా కలెక్టరుగారైన డబ్లు. హెచ్. మిచ్చెల్ గారు రాజంపేట; జమ్మలమడుగు; పులివెందుల; బద్వేలు; రాయచోటి; కామలాపురము; సిద్ధవటము మొదలగు స్థలములలో యుండు బియ్యమువర్తకులకు ఆయాతాలూకా తహశీల్దార్ల మూలముగా నోటీసు యొసగియున్నారు.

విశాఖపట్నంజిల్లా చేనేతపారిశ్రామికులసభ

విజయనగరం, సెప్టెంబరు 28:— మొన్నటిమధ్యాహ్నం 2 గంటకు విజయనగరం కోఆపరేటివ్ జిల్లా బ్యాంకులో విశాఖపట్నంజిల్లా చేనేత పారిశ్రామిక సహకార సంఘాలసభ జరిగింది. సభకు చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘ కార్యదర్శి శ్రీ డి. బాలసుబ్రహ్మణ్యం, ఈ సంఘముయొక్క ప్రత్యేక డిప్యూటీ రిజిస్ట్రారు ఎస్. కృష్ణయ్యగారు విశాఖజిల్లా డిప్యూటీ రిజిస్ట్రారు చెన్నరాష్ట్ర చేనేత సహకార సంఘముయొక్క డైరెక్టరు శ్రీ కాశిన బసవరాజుగారు ఈ జిల్లాలోనున్న ప్రాథమికసంఘాల ప్రతినిధులు విచ్చేసిరి.

ఇప్పుడు మార్కెటు పరిస్థితులవలన కలిగిన చిక్కులచే నేత స్టాండర్డుగుడ్డలు 50% మాత్రమే ప్రాథమిక చేనేత సహకారసంఘములవారు నేయించుకొనుట తగ్గించుకొనవలసినదిగా తీర్మానించిరి.

మిల్లు స్టాండర్డుబట్టలతో పోటీచేయుటకు ఇంతకన్న ధరలు తగ్గించుటకు వీలుపడదనిర్ణయించిరి.

సాధారణబట్ట తయారు చేయించు విషయములో జిల్లా సహకారబ్యాంకు ఆర్థిక విషయములలో తోడ్పడవలెనని కోరుచు తీర్మానించిరి.

రాజమహేంద్రవరంలో రాయలసీమ ఖద్దరు విక్రయశాల

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 28:— రాయలసీమ ఖద్దరు విక్రయశాలయొక్క ప్రారంభోత్సవము 26 వ తేది సాయంకాలము, జిల్లా కమ్మర్షియల్ మ్యూజియములో, రావుసాహెబు యం. వి. అనంతరాచార్యులుగారిచే జయప్రదముగా జరుపబడెను.

శ్రీయుతులగు విస్సా అప్పారావు పంతులు, రాయసం వెంకటశివుడు, మారిన సుబ్బారావు, వెన్నేటి సత్యనారాయణ, అరవ ఆదినారాయణ మూర్తిగార్లు రాయలసీమ ఖద్దరునుకొని క్షామపీడితులయిన రాయలసీమ సోదరులకు కష్టసమయములో తోడ్పడగలసినదిగా సభవారిని హెచ్చరించిరి.

సూళ్ళూరుపేట పంచాయితీబోర్డు

సూళ్ళూరుపేట, సెప్టెంబరు 28:— ఈదినం సూళ్ళూరుపేట పంచాయితీ బోర్డు అధ్యక్షుని ఎన్నికలుజరిగినవి. శ్రీ అరవభూమి రామచంద్రారెడ్డిగారు ఏకగ్రీవముగా అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి.

ఈ వారపు చిత్రాలు

తెలుగు:

సరస్వతి—"బాలనాగమ్మ"

అరవం:

బ్రాడ్వే—"కుచేలా కుచేల"

ప్రభాత్—"శివకవి"

సాగర్ క్రాన్ } "మంగమ్మ శపథం"

కినూ సెంట్రల్—"పరశురామర్"

గెయిటీ—"నా పెళ్లాం"

హిందీ:

వెల్లింగ్టన్—"నిశ్ పాని"

పారగన్—"దూహై"

స్టార్—"కిస్ మెట్"

సెలెక్టు—"మూహబత్"

సన్—"ఏక్-రాత్"

ఇంగ్లీషు:

న్యూ ఎల్ఫిన్‌స్టన్ — "Young & Willing"

మినర్వా—"Two Faced Woman"

రాక్సీ—"Coast Guard"

న్యూగ్లోబ్—"Arabian Nights"

వెస్టు ఎండ్—"Banana Ridge"

కాసినో—"Immortal Sergeant"

కురుపులు, మొటిమలు, వ్రణాలకు అమోఘమయిన యీ ద్రవౌషధాన్ని వాడి చూడండి.

మీ కెమిస్టులవద్దను బజారులోను దొరుకును.

D.D.D. PRESCRIPTION

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

ఇడ్ అభినందనాలు

ఈ రంజాన్ పండుగకు మహమ్మదీయులందరికి మా అభినందనములను అందజేయుచున్నాము.

ఇంతవరకు వారు చూపిన ఆదరణపట్ల కృతజ్ఞతను తెలియపరచుచు, రాగల దినములలో వారికి యింకను విశేషముగా సేవచేయుట కుత్సహించుచున్నాము.

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.

(గవర్నమెంటువారి సంస్థ.)

5 వ వారము
2-10-43 శనివారం నుంచి

— సరస్వతి టాకీస్‌లో —

కాంచనమాల, పుష్పవల్లి తదితరులు నటించిన

బాలనాగమ్మ

(తెలుగు)

రోజూ 2 ఆటలు: సాయంత్రం గం. 5-30, రా॥ 9-30 లకు.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

పురుషులకు, స్త్రీలకు, బాలబాలికలకు వలయు సమస్త రెడీమేడ్ దుస్తులు.

Truthful READY MADE CLOTHES

కొత్త, కొత్త ఫ్యాషనులు; బొంబాయి, ఢిల్లీ, ఎల్లెడలను వ్యాపారము.

చెన్నపట్టణంలో

మా దుస్తులు మా మెడ్రాసు ఏజెంట్లు గోల్డ్విన్ కంపెనీ, (368, చైనాబజారు) వారి వద్ద దొరుకును; అన్ని నగరభాగాలలో కూడ.

ట్రూత్ఫుల్ హాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మధుర, ద. ఇం.

7-10-43 విడుదల!



బెజవాడ	రాజమండ్రి	గుంటూరు
దుర్గాకళామందిరం	రామా టాకీస్	సరస్వతీ టాకీస్
కాకినాడ	తెనాలి	వైజాగ్
క్రౌన్ టాకీస్	సత్యనారాయణ టాకీస్	పూర్ణా టాకీస్

Await the release at Madras through Bharathi Films.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.